PROPHETIC
REVELATION

# ఈ ఘడియ యొక్క వర్తమానము ఏమైయున్నది?

## WHAT IS THE MESSAGE OF THE HOUR?

సత్యము
మిమ్మును
స్వతంత్రులనుగా చేయును.

వినుటకు చెవులుగలవాడు వినునుగాక!

# PROPHETIC*REVELATION

**Ghim Moh Estate Post Office • Box 333**
**Republic of Singapore 912742**

**Internet Website address: www.propheticrevelation.net**
[Mirror site: www.propheticrevelation.com

Email address: richardgan@propheticrevelation.net



**First Print in Telugu - 2010** **Copies : 1000**





This brochure is made available to you through the Love and contributions of the Believers of the *Endtime Message* around the world. It is published and distributed by **PROPHETIC*REVELATION** with the prayer that the Word presented in the message will become a Living Revelation to you and that you may stand and bear the Name of the Lord Jesus Christ faithfully before all men.

Additional copies of this or any previous issue will be supplied FREE upon request, while stocks last, to individuals desiring to know the *'Message of the Hour'*.

~~~~~~~~~~~~~~~~~~~~~~~

Any offering intended for this Ministry must be made payable in Singapore dollars to Richard Gan only. Nothing else must be written on the cheque, bank draft, postal order or money order. **PROPHETIC*REVELATION** is not a society or a religious organisation and, therefore, does not have a banking account. All offerings are gratefully acknowledged and, unless otherwise specified, are used to defray the printing costs of this brochure.

Additional copy of this particular brochure may be available.
**Pastor B. Sadanandam,** Ambedkar Nagar, Pedakakani Post,
Guntur Dist. (A.P.) - 522 509. Cell : 9247520978


**This brochure cannot be sold or used in any way for the soliciting of funds.**



Published by Richard L. S. Gan

Printed by : పాస్టర్ బి. సదానందం, అంబేద్కర్‌నగర్, పెద్దకాకాని పోస్ట్, గుంటూరు జిల్లా, **522 509**

Designed and Printed at: Esther Graphics, SriNagar, Guntur - 2, Cell: 9949809606
~~~~~~~~~~~~~~~~~~~~~~~

*ప్రతిదానికి సమయము కలదు ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు, పుట్టుటకు, చచ్చుటకు, నాటుటకు, నాటబడిన దానిని పెరికివేయుటకు, చంపుటకు, బాగుచేయుటకు, పడగొట్టుటకు కట్టుటకు, ఏడ్చుటకు, నవ్వుటకు, దుఃఖించుటకు నాట్యమాడుటకు, వెదకుటకు, పోగొట్టుకొనుటకు, దాచుకొనుటకు, పారవేయుటకు, చింపుటకు, కుట్టుటకు, మౌనంగా ఉండుటకు, మాటలాడుటకు, ప్రేమించుటకు, ద్వేషించుటకు, యుద్ధము చేయుటకు, సమాధాన పడుటకు.*

(ప్రసంగి 3:1-8)

అవును, ప్రభువు నొద్దనుండి పొందుకొనిన సత్యము కొరకు నిలబడవలసిన సమయం. నిజమైన దేవుని సేవకులకు వచ్చింది. ఇది ఎలాంటి సమయము అంటే దేవుని గొఱ్ఱెలలో పూర్వము మేపబడిన (భుజింపచేసిన) దానిని అనగా సాతాను నాటిన దానిని వేళ్ళతో సహా పెకిలించవలసిన సమయములో మనం ఉన్నాము. మనం ఇప్పుడు అలాంటి వాటిని వేళ్ళతో సహా నాశనం చేయవలసియున్నది. వాటిని పోగుచేసి దూరంగా పారవేసి మనుష్యుల చేతులలో చిక్కుకొని విషపూరితమైన ఆచారముల వలన బలహీనపడిన వారిని జాగ్రత్తగా చూసి దేవుని పరిశుద్ధులుగా మార్చవలసిన సమయములో ఉన్నాము. ఈ సమయములో దేవుని వాక్యమును ప్రేమించుట మాత్రమే కాక అబద్ధపు ఆత్మలను దూరపరచాలి. అందువలన ఇది మౌనాన్ని వీడి మాట్లాడవలసిన సమయములో మనం ఉన్నాము.

ఒక విషయాన్ని నేను విన్నప్పుడు నేనెంతో కలతచెందాను. బ్రెన్హాంగారి వర్తమానికులమని సేవకులమని చెప్పుకుంటున్న అనేకులు దేవుని గొఱ్ఱెపిల్లలైన వారికి సాతాను బోధను నాటుచున్నారు. నేటి దినములలో దేవుని సేవకులు చాలామంది బలహీనపడిపోయినారు. ఎందుక పనికిరాని స్థితి కలిగియున్నారు. అలాంటివారు దేవుని సత్యమును వెల్లడిచేసి తమ ఎదుట నిలువవద్దని నన్ను అవమానపరచుట జరిగినది. వారికి శ్రమ కలుగును గాక! “వారు ఒక దుర్భలమైన మనస్సు కలిగిన అవివేకులుగా ఉన్నారు” సింహము గర్జించెను భయపడనివాడెవడు. ప్రభువైన యెహోవా ఆజ్ఞ ఇచ్చియున్నాడు. ప్రవచింప కుండువాడెవడు? (ఆమోసు 3:8)

కొన్ని అంత్యకాలవర్తమానపు సంఘములలో బోధించుచున్న విషయం ఒకటుంది. అది విలియం బ్రాన్హాం గారు మలాకి 4:5-6, లూకా 17:30 మరియు ప్రకటన 10:7ల యొక్క నెరవేర్పుని ఎందరైతే నమ్ముతారో వారంతా ఎన్నికకాబడిన వారని, వధువు సభ్యుడని చెప్పుతారు. వారు ఏమి బోధించినా వారి తప్పులను గురించి మాట్లాడుట సరికాదు అని. దేవుని నిజమైన విశ్వాసులందరికి ఈలాంటి “తియ్యని” ఆత్మను ఎందుకు ఇవ్వలేక పోయాడు. ఎందుకంటే అలాంటి దాని గురించి ఆయన గట్టిగా మాట్లాడటమేకాదు పరిసయ్యుల, సద్దూకయ్యుల మరియు శాస్త్రుల వేషధారణను ఎత్తిచూపెను. అవును ఇలాంటి వారు వాక్యమును నమ్మి దేవుని పరిశుద్ధులను దేవుని సత్యమునుండి దొంగిలించుచున్నారు.

ఈ పుస్తకం వ్రాయుటలో నాకుగల ఉద్దేశ్యము ఏమిటంటే విత్తబడిన తప్పైన వాటిని వేళ్ళతో సహా పెకిలించబడాలని. ఈ పుస్తకం గురించి మాట్లాడుటకు వ్యాఖ్యానించుటకు విమర్శకు ఎవరు వచ్చినా నాకు సంతోషమే. నేను మీరు చెప్పేదానిని వింటాను. అయితే ఒకటి బ్రెన్హాంగారి కొటేషన్లు చూపించి ఇదే నాకు కలిగిన ప్రత్యక్షత అని మాత్రం చెప్పవద్దు. అలాంటివి నావద్ద కొన్ని వున్నాయి. వారి మాటలు ఎలాగుంటాయో మీకు తెలుసా చిన్న చిన్న ముక్కలుగా చేయబడి క్రమమైన రీతిలో అమర్చినపుడు ఒక ఆకారం వచ్చే జిగ్‌సా పజిలా ఉంటాయి. అలా క్రమంగా అమర్చకపోతే పూర్ణ ఆకారం రాదు. ప్రవక్త మాటలను ప్రసంగాలను పరిశీలించి సరియైన విషయాన్ని మనం గ్రహించాలి.

**– రిచర్డ్ ఎల్.ఎస్. గాన్,**

**గ్రంథకర్త**

**పి.యస్. అనేక సంవత్సరాల క్రిందట నేను వాక్యాన్ని అంగీకరించాను, అనేక దేశాలలోని వర్తమానమునందు గల విశ్వాసులు నాకు తెలిపిన విషయం ఏమిటంటే నా వర్తమాన పుస్తకములను దీతీఖుఅఫ్త్రుఖుఎటీవం సేకరించి తగులపెడుతున్నారని ఝఖుఝఖుఝఖు, మరియు ఖ.వా.వా.లోని కొందరు ఇలాగు చేస్తున్నారని తెలిసింది. ఇలాంటి వారిలో కొందరిని నేను కలిసినపుడు వారు తమ అవసరతల కొరకు ఇతరులపై "వ్యతిరేక ఆత్మ" యొక్క పనులను చేయుచున్నారు. జీవంబట్ ్రాతీఅవర్ం వంటి వారుగా ఉన్నారు. స్వనీతి గల కయీను వలె వుండి దేవుని పూర్తి ప్రత్యక్షత లేక సత్యమును అసహ్యించుకొని, కోపము తెచ్చుకొని తన తమ్ముని చంపిన వారివలె ఉన్నారు. దేవుడు వారిపై కృప చూపును గాక!**

# ఈ ఘడియ యొక్క

# వర్తమానము ఏమైయున్నది?

**- రిచర్డ్ ఎల్.ఎస్. గాన్**

7వ సంఘకాలపు వర్తమానికుడైన విలియమ్ మారియన్ బ్రెన్హాం గారు చనిపోయి 20 సం॥లు గడిచిన సమయం (అప్పటికి విశ్వాసులైన వారు వర్తమైనము గల టేపులనుండి దైవ వర్తమానమును పరిశీలనాత్మకముగా వెదకుచున్నారు. ఎందుకంటే (దేవుడు తన ప్రజల కొరకు అభిషేకించి పంపబడిన వాడు కనుక.) తమ కొరకు దేవుడు ఏమి వర్తమానమును అందించెనోయని వెదకుచుండువారు ప్రతి దినము చేర్చబడుచున్నారు. చేరుచున్న వారికి వరుస ప్రకారముగా ఇలాగ ఒప్పుకొనుచున్నారు. "మేము ఆయన వర్తమానములో వుంటాము, వర్తమానమును పరిశీలన చేస్తాము. అనగా ఆయన మనతో చెప్పిన మాట ఏమైయున్నదో ఆయన ఏమి చెప్పెనో దానినే చెపుతాము" అని

మంచిది, పై విషయమును చూస్తే ప్రవక్తయొక్క వర్తమానమును మాటలను వారు గ్రహించలేదని అర్థమవుతుంది. లేకపోతే ఇంకా ఆయన వర్తమానమును పరిశోధన ఎందుకు చేస్తారు. (ఆయన అర్థంలేని రీతిగా ఏమి చెప్పలేదే) వారి ఆలోచన ఏమిటంటే ప్రవక్త యొక్క ప్రతిమాటను కంఠస్థం చేస్తున్నారు. కాని నిజమైన వధువుయొక్క సభ్యునిగా ఉండ లేక పోవుచున్నారు. వారెప్పుడేతే ఒక కోట్‌ను (Quote) ను అనగా ప్రవక్త చెప్పిన మాటనే చెప్పుటను చేయుటవలన ఆయన మాట్లాడిన విధానం, ఉచ్ఛారణను (altarence greek RHEMA) వినుచున్నారే తప్ప పలుకబడిన మాటలోని ఆలోచనను భావమును (Logos) గ్రహించలేకపోవుచున్నారు. వారు ఆయన మాటలను గ్రహించకయున్నారు. ఎందుకంటే వారు వినుటకు ఆశక్తి లేక మాట్లాడుటకు వేగిరపడు వారిగా ఉన్నారని వారు ఒక మనుష్యుని మాట తీరును, ఉచ్ఛారణను వినుచున్నారు గాని ఆ మనుష్యుని ద్వారా చెప్పబడుచున్న విషయాన్ని (వాక్యమును Word (Logos)) వినుటలేదు ఇలాంటి అనేక ఉదాహరణలు లేఖనాలలో చూస్తాం.

## రేమా - లోగోస్

ప్రభువైన యేసును ప్రధాన యాజకుడైన కయపముందు నిలిపినపుడు ముఖ్య యాజకులు సన్‌హెడ్రిన్ సభ సభ్యులందరూ కలసి యేసుక్రీస్తువారికి మరణ శిక్ష విధించ బడునట్లు ఒక అబద్ధపు నేరారోపణ చేయతలపెట్టిరి. ఇద్దరు సాక్ష్యులు ముందుకు వచ్చి ఇలా చెప్పిరి. "వీడు దేవాలయమును పడగొట్టి మూడు దినములలో దానిని కట్టగలనని చెప్పెననిరి". ఇప్పుడు చూడండి ఆ ఇద్దరు సాక్ష్యులు చెప్పినది నిజంగా యేసుక్రీస్తు వారు చెప్పిన మాటలే అవును వారు వినినది ఆయన ఉచ్ఛారణనే "యేసు – ఈ దేవాలయమును పడగొట్టుడి,

మూడు దినములలో దాని లేపుదునని వారితో చెప్పెను. ఆ సమయములో పలుకబడిన మాటలయొక్క (గ్రహింపు) Logos లేక (పలికిన మాటలలోని ఆలోచన)ను వారు పట్టుకొనలేకపోయారు. ఆ సమయములో యేసుక్రీస్తు వారు యెరూషలేములో రాళ్ళతో కట్టబడిన దేవాలయమును గురించి మాట్లాడలేదు కాని ఆయన తన శరీరమును గురించి మాట్లాడెను. భేధమును గ్రహించండి. వారు యేసుక్రీస్తు యొక్క మాటలను (rhema) విన్నారు. కాని సత్యమును గ్రహింపకపోయారు (Logos) అందుచేత యేసు పలికిన మాటనే పలికిరి. తప్ప ఆ మాటలయొక్క ఆలోచనను ప్రతిబింబించలేకపోయారు. కనుకనే మత్తయి వారిని అబద్ధపు సాక్ష్యులు అని పిలుచుటలో మనం ఆశ్చర్యపోనక్కరలేదు.

అ.కా. 10:44ను చూద్దాం "పేతురు ఈ మాటలు (rhema) ఇంక చెప్పుచుండగా అతని బోధ (logos) విన్న వారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను. పేతురు బోధ విన్న వారందరికి కాదు కాని ఎవరైతే ఆయన బోధను (word logos) విని గ్రహించిన వారందరికి అని అర్థం. అనగా వారికి వాక్యము యొక్క ప్రత్యక్షత కలిగినది. కనుక మనమెప్పుడైతే ఒక మనుష్యుని మాటలు వినుటకు ప్రారంభిస్తామో వినుచున్న విషయమును గ్రహించుట ముఖ్యము (logos) దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షత మనకెంతో అవసరము. మనం ప్రవక్త టేపులను వినవచ్చు ఇంకా స్పోకెన్ వర్డ్ పుస్తకములు చదువవచ్చు ఆ సమయములో మన ఆత్మీయ చెవులను దేవుని ఆత్మ చెప్పుచున్న విషయము (వ్యక్తపరచుచున్న ఆలోచనను) అనగా పలుకబడిన మాటలు లేక వ్రాయబడిన మాటలు (rhema) వెనుక గత భావం గ్రహింపునకు రావాలి. అప్పుడే ప్రవక్త చెప్పుచున్నదానిని గ్రహించగలుగుతావు. సంఘముతో ఆత్మ చెప్పుచున్న మాటలు చెవిగలవాడు వినునుగాక అనుమాట సరియైనదిగా ఉన్నది.

## కోట్స్ వర్సెస్ కోట్స్

1984లో ఘనా మరియు కెనడా దేశములను దర్శించడానికి నాకు గొప్ప అవకాశం కలిగింది. ఆయా ప్రాంతములలో గల సేవకులు వారి కూటములలో ప్రసంగించుటకు నన్ను ఆహ్వానించిరి. ఘనా దేశంలో ఉన్నప్పుడు సేవకుల సదస్సులో పాల్గొన్నాను. దానికి గాను ఆప్రాంత సేవకులు సంఘపెద్దలు అందరు వచ్చియుండిరి. అలాగు కూడుకొని ఖచ్చితమైన దేవుని వాక్యమును గురించి ఒక సరియైన అవగాహనకు, అలాగే వివిధ రకాల సిద్ధాంతములను గురించి ప్రవక్త బోధను అర్థం చేసుకొనుటకు అక్కడ చేరియుండిరి. ఆ సమయములో ఏడు ఉరుములను గురించిన ప్రశ్న రాగా అక్కడగల కొందరు ఏడు ఉరుములు బయలుపాటు జరిగిందని నమ్మేకొందరు Spoken word పుస్తకాలనుండి తమకు చెందిన కొన్ని మాటలను చెప్పుచు తమ వాదనను బలపరచుకొంటున్నారు. అక్కడగల మరికొందరు Seven seals మరియు Chruch ages పుస్తకములనుండి కొందరు, spoken word పుస్తకములనుండి తరువాత వచనాలు చదువుతూ ఇతరుల వాదనలను ఖండించుచున్నారు.

దీనినంతటిని చూస్తే ఒక హాస్యసన్నివేశముగా అనగా వచనము ద్వారా మరొక వచనమును ఎదుర్కొనుటగాయుండెను. దాదాపు అక్కడ వున్నవారందరు spoken word పుస్తకములతో ఉండిరి. ఒక పుస్తకము నుండి మరొక పుస్తకములోనికి వెళ్ళుచూ ఒకరు నమ్ముచున్న దానిని మరొకరు నమ్ములాగున మాట్లాడుచూ తాము వర్తమానములో నిలిచియున్నట్లు చెప్పుకొనుచుండిరి. వారు ప్రవక్త మాటలను తమ తలలో నింపుకొనియుండిరి కాని వారు పరిశుద్ధ బైబిలు గ్రంథం నుండి వారు తమ వాదనలు, సిద్ధాంతాలు సరియైనవో కావో పరీక్ష చేసుకొనునిమిత్తము తీసుకోలేదు. (2తిమోతి 3:16) వారు లేఖనాల ద్వారా విషయాలను గ్రహించుటకు సిద్ధంగాలేరు (1థెస్స 5:21)

ఏడు ఉరుములను గురించిన చర్చ ప్రారంభమైన కొద్దిసేపటికే వాదనలతో అయోమయపు స్థితిలో పడిరి ఆ వెంటనే ఒక గ్రూపువారు అక్కడినుండి వెళ్ళిపోయారు.

బ్రెన్హాం గారి కొటేషన్లు చెప్పుట తప్పుకాదు అయితే ఒక సిద్ధాంతమును బలపరచుటకు లేక ఒక బోధను ఆధారం చేసికొనుటకు ఆయన యొక్క మాటలు మాత్రమే చూపించుట అనేది అమాయకత్వాన్ని లేక దేవుని వాక్యములోని సత్యమును గురించిన అవగాహనలేమిని సూచిస్తుంది. అలాంటి స్థితిలో కొటేషన్లు చెప్పుచున్న వ్యక్తికి logos యొక్క ప్రత్యక్షత కలుగలేదని మనం గ్రహిస్తాము. ప్రవక్తకు దేవుడు బయలుపరచినదంతయు లేఖనానుసారమైనదిగాను లేఖనాలను ఋజువుచేసేదిగాను ఉండెను. అయితే అంత్యకాలపు ప్రత్యక్షత పేరుతో నేడు కొందరు వివిధ వర్తమానములను తమకు నచ్చినట్లుగా వాడుచున్నారు. వారు ప్రవక్త కొటేషన్లను కొద్దికొద్ది భాగములను తీసుకొని వాటిని జతపరచి దానిని తమకు కలిగిన మిస్టీరియస్ రివలేషన్‌గా చెప్పుచున్నారు. ఇలాంటి కొన్ని కథనాల ఆధారంగా సాతాను చేత మోసగింప బడుచున్నారు. ఆవు పచ్చ గడ్డిని తినుచున్న సందర్భములోను ఒక చెట్టునిండుగా (స్ట్రాబెర్రీ)లను బ్లాక్‌బెర్లీలను కలిగియున్న చిత్రాలను చూసినపుడు సంతోషముతో ఎగిరి గంతేసి దేవునికి స్తోత్రం! ఆమేన్ అబ్బ ప్రవక్త మనకొరకు ఎంత అద్భుతమైన వాటిని చేసెను అని చెప్పుకొందురు.

## లేఖనాలు దేవుని ప్రత్యక్షతను కలిగియుంటాయి

ఇప్పుడు మీరు అడగవచ్చు అపోస్తలులు పాతనిబంధన ప్రవక్తల వచనాలను వుదహరించారు. మరియు వారికి కలగిన భవిష్యదావనిని కూడా వ్రాసియుండిరి. అవును నిజమే అయితే వారు తప్పైన సందర్భములలో వేరు విధమైన రీతులలో వారు చేయలేదు. అంతేకాక భిన్నమైన భావములను వ్యక్తపరచలేదు. వారేమి వ్రాసినా వారేమి అమర్చినా పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడిన ఉరీము మరియు తుమ్మీము ద్వారాను యెహోవా ఈలాగు సెలవిచ్చెను అను స్పష్టతను కలిగియుండిరి.

ఒక మామూలు ఆలోచన చాలు ప్రవక్తలు, అపోస్తలులు దేవుని సత్యమును బోధించునపుడు లేఖనాలలోని వ్రాయబడినవే కాక ఇంకా అనేక వ్రాయబడని మాటలు వాడియున్నారు. మాగ్నటిక్ టేప్‌లు, రికార్డింగ్ యంత్రాలు, ఆకాలంలో వాడివుంటే ప్రవక్తల ద్వారా, అపోస్తలుల ద్వారా పలుగబడిన ఉచ్ఛరించబడిన ప్రతి పదము రికార్డులుగా మార్చి

అనువదించబడి మరియు పుస్తకరూపములో వచ్చివుంటే మనకు స్పోకెన్ బైబిలు భాగములు భాగముగా వచ్చెడివి. (నేడు ఉన్నట్లు ఒకే ఒక్క వ్రాయబడిన బైబిలు కాక) అలా వచ్చినందు వలన మనకు కలిగే లాభమేమిటి వారు కూడా మనవంటి శ్రమలు, శోధనలు గుండా నడుచువారైనందున వారు మాట్లాడిన మాటలలోను పొరపాటు ఉండే అవకాశం ఉంది. మరియు వారి నోటి నుండి వచ్చిన ప్రతి మాట దేవుని చేత అందించబడినదిగా ఉండదు కదా ప్రవక్త అయిన బ్రెన్హాం కూడా మనకు సూచించిన విషయం గమనించండి. "మీరు ఏమి తినుచున్నారో గ్రహించవచ్చునుగదా! మానవరీత్యా ఇలాంటి వెన్నో ఉంటాయి. (Sermon: He cares, do you?) పరిశీలిస్తే దాదాపుగా ప్రవక్తయైనట్టివారు అపోస్తులులందరూ కూడా విద్య అంతగా లేనివారే. నిజమే మనకు కావలసినది ముఖ ఉచ్ఛారణ (rhema) కాదు కాని (Thought expressed or revelation) దానియొక్క భాధరూపములు ముఖ్యము ఆమేన్. ఒక వేళ ఎవరైనా బ్రెన్హాం నోటినుండి వచ్చిన ప్రతి మాట దేవుని ద్వారానే కలిగెనని నమ్మినట్లైన అంతకంటే ప్రమాదకరమైనది మరొకటి ఉండదు.

బైబిలుయొక్క 66 పుస్తకములు కూడా ఉచ్ఛారణ పూర్వకమైన ప్రవచనాలు కాదుకాని వ్రాతపూర్వకమైన లేక వ్రాయబడిన ప్రవచనముగా ఉంది. బైబిలుయొక్క ప్రతి పుస్తము కూడా పరిశుద్ధాత్మ యొక్క ప్రేరణలో వ్రాయబడినవి. ఆయన తన పరిశుద్ధులను ప్రేరేపించి కొన్ని పలుకబడిన మాటలు, జరిగిన సంఘటనలు సత్యమునకు సాక్ష్యముగా ఉండునట్లు వ్రాయించెను. ప్రవక్త చేత పలుకబడిన అనేక విషయాలు వ్రాయబడలేదు. లేనట్లైతే ప్రతి పుస్తకం కూడా ఒక పెద్ద లైబ్రరి అంత ఉండేదేమో (యోహాను 21:25) పలుకబడిన ప్రతి మాటకు ప్రేరేపణచే వ్రాయబడిన మాటలకు గల బేధం చూద్దాం బేధమును గ్రహించగలిగిన వారు ధన్యులు. అయితే అనేకులు ఈ స్థితికి రాకపోవడం విచారించదగిన విషయం అందుకే అనేకులు ప్రవక్తయొక్క ఉచ్చరించబడిన ప్రతిమాట ప్రతి కేక తిరిగి తిరిగి వల్లించబడిన ప్రతిపదం దేవునినుండి కలిగినదని దేవుడే వాటిని ప్రవక్త నోటిలో ఉంటినట్లు నమ్ముతారు. సత్యమును తప్పైన రీతిగా చెప్పుట పాపము ఇది తుదకు మరణానికి నడిపిస్తుంది.

అవును ఇదేరీతిగా దేవుని యొక్క ప్రతి సేవకుడు తాను దేవుని గురించి బోధించేటప్పుడు అనేక పదాలను ఉచ్చరిస్తాడు అయితే వాటిలో కొన్ని ప్రేరేపించబడిన దేవుని ఆత్మవలన లేఖనాలుగా వ్రాయబడినవి పరిశుద్ధులైన వారు మనుష్యరీతిగా మాత్రం వ్రాయలేదు. వ్రాయబడిన ప్రతి మాట దేవునిచే ప్రేరేపించబడినదే దేవుని నోటినుండి వచ్చినదే. అలా ప్రేరేపించబడి వ్రాయబడిన పవిత్ర లేఖనాలు మనుష్యుల కొరకు దేవుని ప్రతక్ష్యతగా వున్నవి. అవి దేవునిచే వ్యక్తం చేయబడిన ఆలోచనను (Logos) అక్షరంగా వ్రాయబడినవి (Rhema)

కనుక 7వ సంఘ కాలపు వర్తమానికుడుగా ఉన్నట్టి బ్రెన్హాం గారు నిజమైన వర్తమానపు విశ్వాసులకు ఒక నిధిగాను ఒక విలువైన గ్రంథంగా మానవులకు ఉన్నాడు. ఏదేలాగున్నా సంఘ చరిత్ర ద్వారా మనం చూసే ఒక విషయం వుంది అదేమిటంటే పరిశుద్ధ లేఖనాల కంటే కూడా విలువైన పుస్తకాలుగా వాటిని మనుష్యులు భావిస్తారు నేడుకూడా అలాగేవున్నది.

నేడు “The Spoken Word” అనే పుస్తకాలు మరియు బ్రెన్హాంగారి ప్రసంగ టేపులు బైబిలుకంటే విలువైన వాటిగా చూస్తున్నారు. ఒక అబద్ధపు బోధ ఇలావుంది. విశ్వాసులైనట్టివారు ఆ పుస్తకాలను విధిగా వాడాలని చెబుతారు. బైబిలుతోపాటుగా ఇవికూడా తుపాకి యొక్క Hindsight వంటిదని బోధిస్తారు. అయితే దేవుడు మనకు వెనుక దృష్టిని దూర దృష్టిని పాతనిబంధన క్రొత్త నిబంధనల ద్వారా ఇచ్చాడు. మనం సరియైన రీతిగా ఉంటే కల్వరిలోని క్రీస్తు ఎల్లప్పుడు మనకు ఆత్మీయ కనుదృష్టిని కలుగచేయును. ఆమేన్.

## దేవుని ఆలోచనను మరుగు చేయుట

సాతాను తన నైపుణ్యముతో వర్తమానపు ప్రజలను సత్యమునుండి దూరపరుస్తుంది. నా అంచనా ప్రకారం సుమారు 75% వర్తమానపు ప్రజలను, సేవకులను, సంఘపెద్దలను ఆచారపూర్వకమైన వాటిని అనుసరించులాగ చేస్తున్నది. అదెలాగంటే ప్రవక్తయొక్క ప్రసంగ టేపులను కొటేషన్లను మాత్రమే బోధించుట. వీరు దేవుని వాక్యమును క్రీస్తు పునరుత్థానపు శక్తిని గురించి బోధించరు. వారు ప్రవక్తయొక్క మాటలను బోధిస్తారు. (Uttarence: rhema) ఈ విధంగా వారు ప్రజలను అయోమయ పరుస్తారు. అయితే వారు పదములను లేక మాటలను కలగియున్నారు కాని వాటి అర్థమును సత్యమును కలిగిలేరు. ఆ విధముగా వారు దేవుడు తన ప్రవక్త ద్వారా తెలియపరచిన నిజమైన ఆలోచనను మరుగునపరుచుచున్నారు. (ఆయన ప్రజలకు చేరనివ్వడం లేదు) (యోబు 38:2) ఇలాంటి వారెంత మాత్రము కూడా దేవుని వాక్యము నుండి నేర్చుకొనే స్థితిలో లేరు. ఇలాంటి వారు పౌలుగారి దినములలోగల బెరయా సంఘస్థుల వలె ప్రతి దినము లేఖనాలను పరిశీలించువారు కారు. ఇలాంటి వారు ప్రతి ఒక్కరినీ విమర్శిస్తారు. ఎవరైనా సరే బ్రెన్హాంగారి టేపులను, ప్రసంగాలను పరిశోధించి దేవుని వాక్యముపట్ల విశ్వాసము కలిగించులాగున చేయుటలేదు. కాని బ్రెన్హాంగారి టేపులు, ప్రసంగాలు వారికి సుప్రీంగా భావిస్తున్నారు. శాస్త్రులు, పరిసయ్యులు, సద్దుకయ్యులు ఎలాగైతే మోషే ధర్మశాస్త్రమునకు తమ పెద్దల ఆచారములు కలిపి వాక్యమునకు విరుద్ధముగా చూశారో నేడు వర్తమానముని ప్రజలు తమ ఆచార వ్యవహారాలను ప్రవక్తయొక్క వర్తమానమును కొటేషన్లు కలిపి దురుపయోగపరచుచున్నారు.

ఇది ఎంత అవివేకముగా ఉందంటే దేవుని వాక్యమును శక్తిలేనిదిగా ప్రభావములేనిదిగా చేయుచున్నారు. గ్రహించలేక పోతున్నారు. అంతేకాక వారు నోటిమాటల ద్వారా దేవుని వాక్యమును అంతగా విశ్వశించలేనవసరం లేనిదిగా చేయుచున్నారు.

## క్రూరమృగమును తమ ఎదుట నిలుపుకొనుట

నేను చూసినపుడు వర్తమానములోని సేవకులు విశ్వాసులు ఈ విధముగా తీర్పు చేస్తుంటారు ఎలాగంటే వర్తమానమును నమ్ముచున్నవారే అంత్యకాలపు వర్తమానము యొక్క ప్రత్యక్షతను పొందుకుంటారని భావిస్తారు. ఇతరులకు తమకు తెలిసినన్ని కొటేషన్లు తెలుసో

లేదోయని పరీక్షచేస్తుంటారు. వారికంటే తక్కువ కొటేషన్లు తెలిసినవారిని చూసినపుడు తమ నోటితో వారికి కొంత కొటేషన్లు చెప్పుటకు చూస్తారు. అలా చెప్పుటద్వారా కొంత ప్రత్యక్షతను (లేక) పరిశుద్ధతను ఇంజెక్ట్ చేస్తున్నట్లుగా భావిస్తారు. ప్రవక్త చర్చి క్రమాన్ని పాటించమని "మీరు మీ టి.విని పగులగొట్టండి" అని చెప్పారు. ప్రవక్త మీకు ఆ విధమైన పనిని చేయుటకు అధికారమిచ్చాడా? అలాగు చేయటానికి ఏ విధమైన హక్కు మీకు లేదు. ఒక వేళ ప్రవక్త కనుక ఆ విషయమై ఆలాగు చెప్పినప్పుడు ప్రవక్త ఇలా చెప్పాడు. ప్రవక్త అలా చెప్పాడని ఇంకా చాలా విషయాలు ఉన్నాయని అనేకమంది కల్పించి చెప్పేవారు నాకు తెలుసు. ఇంకా కొందరైతే విశ్వాసులు ఏమి చేయాలో ఏమి చేయకూడదో ప్రవక్త తన ప్రసంగాలలో తెలిపెనని చెబుతారు. బ్రెన్హాం మాట వారికి ధర్మశాస్త్రములా మార్చినారు. ఆయన ప్రతి మాట దైవికమనియు, వారిలో కొందరు మోసపరచు ఆత్మగలవారు ఆయన మనుష్య కుమారుడనియు, దేవుని వాక్యమనియు, తనకు తానే ఎలోహీం అనియు (కొందరు ఇండియాలోని విశ్వాసులు Christ Branham The Lord) అని నమ్ముచున్నారు.

ఇదే సమయములో కొందరు చేసిన ఆలోచన ఏమనగా తమకంటూ కొన్ని నియమాలు ఏర్పరచుకొని ఎవరైనా ఒకరు తమందరిని వాటా ప్రకారంగా నడిపించాలని చేసిన అలోచన మానవుల ఆచారపూరితమైన సూత్రాలుగా ఏర్పడినాయి (Traditional Quote Yard Stick) ఈ విధముగా ఒక సంఘుశాఖగా మారినారు. అయితే వాని పరిణామాలు వారు ఎరుగకయున్నారు. ఈ విధమైన ప్రభావము చేత చిక్కబడినవీరు వారి ప్రత్యేక నమ్మకాన్ని ఇతరులు కూడా నమ్మవలెనని అదే నిజమైన వర్తమానములో ఉన్నట్లు (వారున్న స్థితిలో వున్నవారు మాత్రమే) అని భావిస్తున్నారు. అదే సమయములో వారు గుర్తించనిది ఏమంటే సత్యమునకు మారుగా మరొక ఘటసర్పము వుంటే ఒక కౄరమృగమువంటి మరొక దానిని తమ ఎదుట సాక్షాత్కరింప చేసుకొనుచున్నారు అని పరిశుద్ధగ్రంథములో ప్రకటన గ్రంథములో ఈ విషయమునకు తెలియపరచుట జరిగినదికూడా. వారి పాలకుడు క్రీస్తువలె నిరంతరం ఉండువాడు కాదు (Word) వారు ఏర్పరచుకున్నవి ఏమంటే బ్రెన్హాం గారి కొటేషన్లు మాత్రమే దీనికి గల కారణము వీరి వెనుక గల వారెవరంటే అంత్యక్రీస్తు యొక్క ఆత్మ మాత్రమే.

సహోదరులారా! నేను ఇలాంటి వర్తమానములో లేనందుకు (I am not in the message) ధన్యుణ్ని. నేను దేవుని వద్దనుండి ప్రజలకు తెచ్చిన వర్తమానమును నమ్ముతాను. ఆ వర్తమానము ఎవరైతే వాక్యమునుండి వెనుకకు జారియున్నారో అలాంటి వారు తిరిగి మరలా రావటానికైయున్నది. ఆ వర్తమానము మన హృదయములోనికి ప్రవేశించి అపోస్తలులైన మన తండ్రుల వంటి విశ్వాసమును, క్రీస్తునందు వాక్యమునందు మనకు కలుగజేయును. పాలకుడు ప్రభువైన యేసుక్రీస్తు. నా కొలబద్ద ఆయన వాక్యము దేవుని యొక్క ప్రతి నిజమైన ఎన్నికలో ఉన్న ప్రతివారికి క్రీస్తుయేసునందును ఆయన ప్రత్యక్షతయందును పరిశుద్ధగ్రంథము నిజమైన అధికారమునిస్తుంది.

## దయ్యపు బోధ

ముందు చెప్పినట్లు ఘనా, నైజీరియాలో జరిగిన సమావేశములలో నాతో కూడా ముగ్గురు సేవకులున్నారు. వారిలో ఇద్దరు అమెరికా నుండి ఒకరు కెనడా నుండి వచ్చినారు. అక్కడ వారు పలుకకూడని వినకూడని వాక్యదూరమైన మాటలను మాట్లాడుచున్నారు. నిజానికి వారు అతి తక్కువ సంఖ్యగలమైనారిటీ విశ్వాసులకు ప్రతినిధులు మాత్రమే అయివుండి వారలాంటి అసత్యములను వ్యాపింపచేస్తున్నారు. నేను చెప్పినదేమంటే "ప్రభువా వీరిపట్ల కనికరము చూపించు" అని మాత్రమే వారి అబద్ధపు విశ్వాసమును ద్వేషపూరితమైన నమ్మకమును దేవుడు చిన్నాభిన్నం చేస్తాడని నా నమ్మకం.

వారు చెప్పే ఒక విషయాన్ని మీకు వివరిస్తాను ఎవరైనా మీ దగ్గరకు ఏదైనా ప్రత్యక్షతను మర్మమును, సత్యము యొక్క గ్రహింపును మీ వద్దకు తెస్తే వారిని మీరు అంగీకరించవద్దు. ఎందుకంటే ప్రవక్త తెచ్చిన దానికంటే, చెప్పినదానికంటే, బోధించిన దానికంటే ఇంక ఎవరు ఏమి తేరు. ఎందుకంటే ఆయన ఒక ప్రముఖప్రవక్త. వాక్యము నుండి తీసికొని మనకు తెలియచెప్పు ఒక గొప్ప పాత్రవంటివాడు. అన్ని మర్మములను, సత్యములను (7ఉరుము) గురించిన మర్మము కూడా వెల్లడి అయినదని లేక మరొక పెద్ద ప్రవక్త మాత్రము రావలసియున్నదని అయితే బ్రెన్హాం మాత్రమే దేవుని ఆఖరి ప్రవక్త అని అయితే ప్రత్యక్షత మాత్రమే రావలసియున్నదని చెబుతారు (ఆమోసు 3:7) ప్రకటన 10:7 ప్రకారముగా దేవుని మర్మము (దేవుని యొక్క మర్మములన్నియు) పూర్తిగా 7వ సంఘకాలపు పరిచర్య కాలములో పూర్తిగావించబడినవని చెబుతారు.

మనమిలాంటి విషయాన్ని పరీక్షించినపుడు మనం ఆ సేవకులను ఈ మాట అడుగవలసి యున్నది. వాక్యములో గల Profession మరియు Integrity ని మరియు దేవుని నిమిత్తం వారేమి చేయగలరో అడగాలి. అప్పుడు వారు ప్రవక్త కొటేషన్లు మాత్రం చెప్పగలుగుతారు. ఎవరైతే పరిశుద్ధాత్మ బాప్తీస్మమును పొందుతారో వారు దేవుని వాక్యమును Contradict గా చేయకుండా దేవుని ప్రతి వచనమును ఆమేన్ అని చెబుతారు. మరొకప్రక్క వారికి నచ్చని సేవకులు దేవుని లేఖనాలలోని సత్యమును చెప్పుట జరిగినపుడు వారు దానిని త్రోసివేస్తారు. నాయెడల వారు జరిగించినది కూడా అదే. ఇలాంటి దానిని బ్ర. బ్రెన్హాం ఎప్పుడూ బోధించలేదు ఇలాంటివారు నీవు Major Prophet వి కాదు ప్రవక్త చెప్పని విషయములను మీరు Touch చేయవద్దని నన్ను హెచ్చరించారు.

వారిలో ఒకరు ఆ సయములోనే జరిగిన ఒక సేవకుల సదస్సులో నా గురించి ఇలా చెప్పారు. బ్రదర్ బ్రెన్హాం గారి వర్తమానము కాక తన సొంత వాటిని బోధించుచున్నాడని పేర్కొన్నారు. అంతే నేను అతనివలె (బ్రెన్హాం కొటేషన్లు చెప్పేవాడిని – ప్లేబ్యాక్ చేసి మరలా మరలా అనే వచ్చే టేప్‌రికార్డర్‌ని కానని) లేనందున నన్ను తీవ్రంగా వ్యతిరేకించారు. నేను తిసుకునే అంశాలయిన "The Trail of the Serpent" The Battle of Ezekiel 38 & 39; The Mark of Cain and The Holy City, New Jerusalem వీటిని తిరస్కరించారు.

వారికి పరిశుద్ధ లేఖనాలలోని మరే ఇతర అంశము (బ్రెన్హాంగారు చెప్పినవి తప్ప) అవసరంలేదని అంటారు. చివరికి నాయొక్క ప్రసంగాన్ని వారు అభ్యంతరపరిచారు.

## ప్లే బాక్ టేప్ రికార్డర్

నేను బోధించటానికి నాకు ఒక వర్తమానము ఉన్నందున ధన్యుడను. అది నా సొంత వర్తమానము (లేక) బ్రెన్హాం వర్తమానమో కాదు అది దేవుని వర్తమానము. ఎవరైన కాని దేవుని వాక్యమునకు అభ్యంతరకరముగా విరుద్ధముగా కాని వాక్యమునకు కలిపినా వాక్యము నుండి తీసివేసినా వారు శాపగ్రస్తులు "ఆమేన్". సరే ఎవరైనా ఒక ప్లేబ్యాక్ టేప్‌రికార్డర్ లాగా పనిచేస్తుంటే వారు మోసపరచు ఆత్మయొక్క ప్రభావములో ఉన్నారని చెప్పవచ్చు. అలాంటి వారు మౌనముగా ఉండుటయే మంచిది. ఎందుకంటే అలాంటివారు rhema స్థితిలోనే వారున్నారు. ఇంకావారు logos ను గ్రహించేవారుకారు. "వాక్య ప్రత్యక్షతే దేవుని సత్యము" ఆమేన్ యేసుక్రీస్తువారు దీర్ఘ ప్రార్థనలు చేసేవారిని గురించి మత్తయి 6:7లో హెచ్చరించుటను చదవండి.

## ఆమోసు 3:7

పరిశుద్ధ గ్రంథములోని ఆమోసు 3:7 వచనంవద్ద నేడనేక మంది విశ్వాసులైన వారు ఆ వచనాన్ని అడ్డుబండగా పెట్టుకొనుచు బ్రదర్ బ్రెన్హాం మాత్రమే వాక్య ప్రత్యక్షతలను కలిగియున్నాడు. ఎందుకంటే ఆయన పెద్ద ప్రవక్త కావటంవలన అని నిరూపించాలని చూస్తారు. దీనినిబట్టి మనకు మనం ఒక ప్రశ్న వేసుకుందాం. దేవుని వాక్య ప్రత్యక్షతలు ప్రవక్తల ద్వారానే రావలసియున్నపుడు ఆయన 12మంది ప్రవక్తలను మాత్రమే పిలవాలి కదా! ఎందుకని 12 మంది అపోస్తలులను పిలిచారు. మనం కనుక అపోస్తలుల కార్యముల గ్రంథం చదివినపుడు ఎన్నో గొప్ప సత్యములు వారి ద్వారా దేవుడు బయలుపరచుట జరిగింది. వారిని దేవుని ఆత్మ సత్యములోనికి నడిపించిన విధం మనం చూస్తాం. యేసుక్రీస్తు వారి ప్రత్యక్షతే చివరి మర్మము అని దేవుని ప్రియ శిష్యుడైన యోహానుకు పత్మాసు దీపమునందుండగా తెలియపరచలేదా? దేవుని వాక్యము అపోస్తలుల వద్దకు రాలేదా? ఇంకా చూస్తే కొత్త నిబంధనలో అపోస్తలుల తరువాతనే ప్రవక్తల వరుస ఉండుట చూడగలము. (1కొరింథీ 12:28, ఎఫెసీ 2:20, 4:11) ఎందుకని? మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తువారు మనలను తన కృపక్రింద ఉంచినాడు. అపోస్తలుడు, ప్రధాన యాజకుడుగా ఉన్నవాడు (హెబ్రీ 3:1) ఆయనే 12 మంది అపోస్తలులను అభిషేకించాడు. 12 మంది ప్రవక్తలను ఎన్నుకోలేదు. ఒక క్రొత్త నిబంధన ప్రవక్త అనగా ఒక మంచి బోధకుడును ప్రవచనాత్మయు గలవానికి సంబంధించిన వరములతో కూడిన జ్ఞానము, వివేచన వరములు కలిగి సంఘము ద్వారా పిలుపుగలిగిన వారుగా ఉండెను. ప్రవచనాత్మక ప్రత్యక్షతగల ఒక నిజ (నూతన నిబంధన) ప్రవక్త ఎప్పుడు దేవుని వాక్యపు వరుసలో నిలచును.

బ్ర. బ్రెన్హాం గారు ఒక పాతనిబంధన ప్రవక్తలను పోలినట్టివాడుగా ఉన్నాడు. ఆయన

దర్శనములు చూడగలిగియుండెను. ఆయన ఏమైయున్నాడో ఆమోసు 3:7 ద్వారా చెప్పగలిగెను. ఆ యొక్క వచనమును శ్రద్ధగా చదివిన యెడల దానిలో ఆయన సిద్ధాంతముల యొక్క నిజస్వరూపము గురించి ఆయన దేవున్ని అడుగుట లేదు. (యేసుక్రీస్తు నామంతో నీటి బాప్తీస్మము, దైవత్వము యొక్క మర్మము) తన సేవకులతో తన ప్రవక్తలతో మాట్లాడుచున్నట్లుగా అనుకుంటారు. విషయాన్ని పరిశీలిస్తే ఆ వచనం నిజానికి దేవుని యొక్క సంకల్పమైయున్నది. అది దేవుని ప్రణాళిక (ఈ లోకంలో కొన్ని రకాల ప్రజలలో వ్యవహరించునపుడు) దేవుడెప్పుడూ తాను చేయబోవునది తన సేవకులకు తన ప్రవక్తలకు ముందుగా తెలియపరచకుండా చేయడు. తప్పకుండా ప్రభువైన దేవుడు తాను చేయబోవునది తన సేవకులకు ప్రవక్తలకు తప్పక తెలియచేస్తాడు. చూశారా! బ్ర. బ్రెన్హాం గారి ప్రసంగాలలో సంఘమును గురించి, ప్రపంచంలోని కొన్ని సంఘటనలు, అంత్యకాలము మొదలగు వాటిని గురించి తెలిపెను కదా.

## ప్రవక్త యొక్క టేపు వర్తమానములు

నేను అక్కడవున్న సేవకులలో ఒకరిని What is the message of the hour? అని అడిగినపుడు అతనిచ్చిన సమాధానం ప్రవక్త యొక్క ప్రసంగములు గల టేపులు అవే పూర్తి వాక్యమని తెలిపారు.

నేడు విస్తరించియున్న తప్పైన విధానములలో ఇది ఒకటిగా ఉన్నది. The Message of the Hour అంటే ప్రవక్త యొక్క ప్రసంగపు టేపులు కాదు అంతేకాక టేపు చేయబడిన ప్రసంగాలు పూర్తి వాక్యము (లేక) వాక్యపు ప్రత్యక్షతగాను దీనికి సమాధానము 2పేతురు 1:19లో "మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది, దానియందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు." మరియు 1యోహాను 1:15లో "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు"

పూర్ణవాక్యము అంటే ఏమిటి క్రీస్తే పూర్ణవాక్యమైయున్నాడు ఆయన ప్రత్యక్షమైన వాక్యముగా ఉన్నాడు దేవుని యొక్క సంపూర్ణత యేసుక్రీస్తుగా ఉన్నాడు. అందువలన ప్రభువు వాక్యమును మన హృదయములలోనికి ఆహ్వానించవలసియున్నది. పూర్ణవాక్యము అనుమాటకు వర్తమానము ప్రజలు ఇలా తలంచుచున్నారు. (Full word) ప్రవక్త యొక్క టేపులని అందులో దేవుని సత్యముయొక్క పూర్ణ ప్రత్యక్షత కలదని అంతేకాక పరిశుద్ధ లేఖనాలలోని మర్మములన్నియు ప్రవక్తయొక్క టేపులు కలిగియున్నవని ఎందుకంటే ఆయన Major Prophetని వారు Perfect అని నమ్ముతారు (అపోస్తలుడైన పౌలు 1కొరింథీ 13:10) "రావలసియున్నది" అను దానిని నమ్ముచున్నారు. ఒక సిద్ధాంతాన్ని, ఒక మర్మమును, ఆత్మీయ పోరాటవిషయాలు ఏదైనాసరే నీవు ఆ 1000 ప్రసంగములలో నుండి పొందుకోవాలి. అని వారు నమ్ముతారు. ఇక్కడ ఒక మర్మాన్ని చూడండి. ఒక

ప్రసంగటేపులో చెపుతూ మీరు టేపులలో లేని విషయాలను గురించి వీరు లేఖనాలలో పరిశోధన చేయవద్దు. మీరు గనుక అలాచేస్తే వారు నిన్ను కొట్టువచ్చును. నీవేమన్నా ప్రవక్తవా లేఖనాలలోని వాటిని మాకు చెప్పటానికి అని నీవు ప్రవక్తయొక్క విశ్వాసివి కానేకావు. నీవు బోధిస్తున్నది మరొక సువార్త అని అంటారు అలాంటివారు బ్రెన్హాం నోటనుండి వచ్చిన పలుకబడిన ప్రతిమాట యెహోవా సెలవిచ్చెను గా నమ్ముతారు.

ఇలాంటి వారికి అనగా బ్రదర్ బ్రెన్హాం గారి టేపుల ప్రసంగాలవైపు తిరిగిన వారికి బైబిలు కన్నా బ్రెన్హాం గారే సమాధానములు చెప్పువానిగా వున్నాడు. మరి నీవెలాగున్నావు? నీ అవసరతలకు ఎవరు సహాయకులని ఆలోచన? వాక్యమైయున్న క్రీస్తా లేక ఒక దేవుని సేవకుడైన బ్రెన్హాంగారా? సాతాను చెరలో నున్న నీకు దేవుడి సహాయమందించును గాక.

ఒక వేళ వర్తమానమే పూర్ణవాక్యము కనుక అయితే ఆయన కొటేషన్లమీద అనేక అభిప్రాయాలెందుకు పుడతాయి. కొన్ని అంశములపైన వేర్వేరు ధృక్పధం ఎందుకు వుంటుంది. (బేధములు పుట్టుట సహజము ఒక 7 ఉరుములు అనే విషయములపైన 4,5 రకాల బోధలు ఏర్పడుట ఎలా సాధ్యం వేర్వేరు బోధకులు వేరు రకాలుగా బోధించుట జరుగుతుంది. కొన్ని అబద్ధములు కూడా చేర్చబడినవి). ఆశ్చర్యపడకండి ఇలాంటి వాటిపై పౌలుగారు ముందే తెలిపారు. (గ్రీకు పదాలను గురించి ఒక్కో సమూహపు ప్రజలు ఒక రకంగా భావించుట) గమనించినట్లయితే బైబిలునందు ఇంకా అనేక విషయములు గోప్యముగా వుంచబడినది. ప్రవక్తకు కూడా బయలుపరచబడని విషయములనేకం కలవని గ్రహించాలి. ప్రవక్తద్వారా 7 ముద్రలను గురించిన విషయాలను వధువుకు కావలసిన పునాదివంటి సిద్ధాంతములను దేవుడు అందించినప్పటికి బైబిలునందలి విషయం సంపూర్తిగా ఆయన ఎరిగియుండలేదు. బ్రెన్హాంగారే ఇలా చెప్పారు. "దేవుడు ప్రతి విషయాన్ని తన ప్రవక్తకు చెప్పడు అతనికి ఎంతవరకు ఏది అవసరమో దానినే ఆయన తెలియపరుస్తాడు. ("in the sermon entitled" God Has Provided A Lamb) మరియు ప్రతిదానికి సమాధానం నా వద్దలేదు. (ఏడు ముద్రల ప్రత్యక్షత గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు.) ఆమేన్ ఇంతకంటే స్పష్టంగా ఇంకా ఏమి చెప్పాలి.

లేఖనాల ద్వారా మనకు స్పష్టమయ్యే విషయం ఏమిటంటే పరిపూర్ణమయినది ఇంకా రావలసియున్నది. ఆ పరిపూర్ణత ప్రభువైన క్రీస్తయివున్నది. తన శిష్యులతో మాట్లాడిన ప్రసంగాలలో మనప్రభువు చెప్పిన విషయం ఒకటుంది. నేను ఇంకను చెప్పవలసిన సంగతులు అనేకం ఉన్నప్పటికీ వీరు వినగోరే స్థితిలో లేరు. సత్యమనెడి ఆత్మ ఇంకోసారి రావలసియున్నది. అది మిమ్ములను సర్వ సత్యములోనికి నడుపునని దానిని ఆయన తనకు తాను చెప్పుకోలేదు. కాని తన మాటలు వింటున్న శిష్యులతో చెప్పెను. "ఆయన రాబోవు విషయాలు మీకు తెలియచెప్పును. ఆయన నన్ను మహిమ పరచును అయిన నేను చెప్పిన వాటిలో నుండే తీసికొని బోధించును. (యోహాను 16:12-16) తన ప్రజల కొరకు రావలసియున్న తన కుమారుని ఆత్మను గురించి దేవుడు మాట్లాడెను. ఆయన ఇంకనూ వాక్యపు ప్రత్యక్షత ఇవ్వవలసియుండెను. అ.పౌలు గారు (1కొరింథీ 13:9,10,12) "మనము కొంతమట్టుకు

ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్ధకమగును...ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము, అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను, అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును." అవును అది నిజము మనము దేనిని గురించి తెలుసుకొనివుంటామో దానిని మనం బోధించగలం. అయితే పూర్ణమయినది వచ్చినప్పుడు పూర్ణమయిన దానిని ముఖాముఖిగా చూసినపుడే మనం తెలుసుకోగలుగుతాము. అప్పుడే మనం పూర్ణమయిన దానిని గురించి సంపూర్తిగా తెలుసుకోగలుగుతాము. ఆమేన్. బ్ర. బ్రెన్హాంగారు సత్యమనే చెప్పిరి. మీకు తెలుసా దేవుడు తన ప్రవక్తకు సమస్తము తెలియచేయడు అయితే ప్రవక్త ఏమి తెలుసుకోవాలి అది మాత్రమే చెబుతాడు దేవుని యొక్క ప్రజలు ఉన్నంతవరకు దేవుడు తన సేవకులను పంపి తన ప్రవచనాత్మకమైన వాక్కు ద్వారా పోషిస్తాడు అలాంటి నిజమైన దేవుని సేవకుల గురించి అపోస్థలుడైన పేతురుగారు ఇలా చెప్పారు (పేతురు మనకు ఖచ్చితమైన ప్రవచనం ఉంది.. నీతి సూర్యుడైన యేసుక్రీస్తు మన హృదయములలోనికి రావాలనివుంది. ఆమేన్)

## సంఘము యొక్క ఒకే ఒక్క పునాది

దేవుని వాక్యము ప్రకారముగా సంఘము ఒకే ఒక్క పునాదిమీద కట్టబడినది. మరియు అదే ప్రభువైన యేసుక్రీస్తు వారి ప్రత్యక్షత మత్తయి 16:16-19 చదవండి. అ.పౌలు ఇలా బోధించాడు. (1కొరింథీ 3:71) మరి అలాంటప్పుడు బ్ర.బ్రెన్హాం ఏమైయున్నాడు? అపో.పౌలు ఎవరు? ప్రతి ఒక్కరి కొరకు దేవుడు పంపిన దేవుని సేవకులైయున్నారు. (చదవండి 1కొరింథీ 3:5-15) కనుక మరి యేసుక్రీస్తును నమ్ముచున్నవారు దేవుడు తన పిల్లలను మొదటి విశ్వాసములోనికి వచ్చుటకు బ్రెన్హాం గారిపైన తమ పునాదిని ఎలా వేసుకుంటారు.

## దాగుచోటు

అవును మనము ప్రవక్తపైన మన పునాదిని వేయలేము. ప్రవక్తయొక్క బోధ వర్తమానము మనకు ఆర్క్ వంటిది. ఆయన మాటలు సత్యము ఆయన ప్రసంగాలు దేవుని పూర్తి వాక్యము అది పునరుద్ధరించబడిన దేవుని వాక్యము.

ఈ విధమైన ఒప్పుకోలు బాగున్నప్పటికి ఇది విషపూరితమైనది. ఒక్కోసారి ప్రజలు తీర్మానము చేసే విషయాలు వారు సరిగా గుర్తెరిగియుండరు. ఎందుకంటే అప్పటికే వారు పూర్తిగా సాతాను యొక్క ఊబిలో మునిగిపోయివుంటారు కాబట్టి ఏవిధంగా ప్రవక్త యొక్క వర్తమానము మనకు ఆర్క్లాగా ఉంటుంది. అసలు వర్తమానము ఆర్క్నకు పోలికగా ఎలా అవుతుంది? మనము వర్తమానమును, వర్తమానికుని విడివడిగ ఉన్నపుడు వారు చెబుతున్న దేమిటి వర్తమానికుడు ఆర్క్ ఇంకా వేరుమాటల్లో చెప్పాలంటే బ్రెన్హాంలో రక్షణవుందా? ఎంత నిర్లక్ష్యం (ఇటువంటి వాటి నుండి సోదరుడా తొలగిపొమ్ము)

ఒక ప్రసంగంలో బ్రదర్ బ్రెన్హాం గారు ప్రభువైన యేసుక్రీస్తువారిని ఆయన సేవకులను,

ఆయన ప్రవక్తలను ఉద్దేశిస్తూ “What is the Attration on the mountain” అను దానితో ప్రవక్తలనే వారు వాక్యము యొక్క ఒక భాగముగావుంటారు అని మరియు ఆయనే వాక్యము యొక్క పరిపూర్ణత అని సెలవిచ్చెను. మరొకసారి “unveiling of the God” అనే ప్రసంగాలలో యేసుక్రీస్తువారు వచ్చినపుడు ఆయనే వాక్యము యొక్క సంపూర్ణతగా ఉంటాడు అని చెప్పెను. ఎందుకంటే విమోచనా ప్రణాళిక మొత్తం కూడా ఆయనయందే ఉన్నది. మోషేలో కాని, యోసేపులో కానీ, ఏలియాయందు కానీ విమోచన ప్రణాళిక సంకల్పించబడలేదు. వారు వాక్యములో ఒక భాగముగా మాత్రమే వున్నారు. ఈ విషయాన్ని మీరు గమనికలోనికి తీసికొని రాబోవుచున్న ఆలోచనను గమనించండి. ఆ సంకల్పమంతయు వారియందు లేదుకాని వారు ఆ సంకల్పమును సూచించువారుగా వున్నారు. అందువలన యేసుక్రీస్తు వారి తరువాత ఆ పరిపూర్ణతను మరొకరియందు చూడలేము. వెనుక వచ్చినా వాక్యముగా ఆయన పూర్తి ప్రత్యక్షతగా వున్నాడు. ఏమియుకలుపరాదు (లేక) దానినుండి ఏమి తీయరాదు (ఆమేన్ బ్రదర్ బ్రెన్హాం మీరు సత్యమునే పలికిరి)

నిజముగానే బ్రదర్ బ్రెన్హాంగారు మరేదో దాని గురించి కాక యేసుక్రీస్తునే సూచించినారు యేసుక్రీస్తే పూర్తి వాక్యమైయున్న దేవుడు అంతేకాని ప్రవక్తయొక్క వాక్యమే పూర్తి వర్తమానము కాని పూర్ణవాక్యము యొక్క భాగముగానే ఉంటారు. బైబిలు ప్రకారముగా పూర్ణవాక్యము ముందుగానే, ప్రకటన 10:7 సమయంలో కాని రూపుదాల్చలేదు. దాని తరువాతనే 7వ దూత లేక వర్తమానికుడు తన స్వరము వినిపించు సమయములో దేవునియొక్క మర్మము సమాప్తమగును (మర్మములుగావు) ఆలాగున పూర్ణవాక్యము బయలువెడలి మన హృదయములలో ధృవతారగా వెలుగొందును. అవును పూర్ణవాక్యమైన దేవుని ఆత్మ ఇక్కడ ఉన్నది. ఆయన వధువుతో వివాహము జరిగి గొఱ్ఱెపిల్ల వివాహ విందు నిమిత్తము సిద్ధపడుచున్నది. (ప్రకటన 19:7-8)

## ప్రకటన 10:7 నందుగల “దేవుని మర్మము” ఏమిటి?

పౌలుగారు తన పుస్తకాలలో దేవుడు పౌలును ఇతర ప్రవక్తలను, అపోస్తలులను ఎలా ఎరిగియున్నది అన్న విషయమై వ్రాసినాడు. “దేవుని యొక్క మర్మము భూమికి పునాదులు వేయబడకముందే ఆయనయందు ఎలా సంకల్పించబడినదో వ్రాసినారు. (ఎఫెసీ 2:1-3, 11, రోమా 16:25-26) ఈ దేవుని యొక్క మర్మమే పాత నిబంధనయందు తన సేవకుల ద్వారా ప్రవక్తల ద్వారా దేవుడు వ్రాయించినాడు (ప్రకటన 10:7) దేవుడు అబ్రాహామును పిలుచుటయందు అనేక జనములకు తండ్రివగుదువని (ఆది 17:5) నీ సంతానమునందు సకల వంశాలు ఆశీర్వదించబడునని, దేవుడు ఇశ్రాయేలీయులను సూచిస్తూ వారు అన్య జనులకు వెలుగు వంటివారని (యెషయా 42:6, 49:6) అన్య జనులు ఆ వెలుగు వద్దకు (యెషయా 60:3) వాగ్ధానము చేయబడిన వాగ్ధాన సంతానమైన క్రీస్తువద్దకు రావలెనని (ఆది 17:7,19, రోమా 9:6-8, గలతీ 3:16)

అబ్రహాము దేవుని యందలి విశ్వాసమునకు మొదటి తండ్రిగా వున్నాడు. దేవుడు

సకల దేశపు ప్రజలనుండి ఆయనను ఎన్నుకొని ఆయనతో ఒక నిబంధన ఏర్పరచుకొనెను. ఆయనకివ్వబడిన వాగ్ధానమేదనగా "భూమియందలి సకల వంశావళులు ఆశీర్వదించబడును అని వాగ్ధాన పుత్రుడు ఆయన ద్వారా వచ్చి మానవ జాతిని విమోచించును" (ఆది 12:1-3, 15:5-6, 17:1-8, గలతీ 3:16-18) అపో. పౌలు అన్యజనులయొక్క విశ్వాసమును గురించి వ్రాస్తూ అబ్రాహాము ఎలాంటి విశ్వాసమును పొందెనో అలాంటి దానినే మీరును పొందియున్నారని తెలిపెను.

"దేవుని మర్మము" అనునది దేవుని యొక్క ప్రత్యక్షతయే క్రీస్తు అనికాక బ్రెన్హాం గారు ఒక ప్రసంగపు భాగంలో చెప్పినట్లు బైబిలునందలి మర్మములు అని భావించినట్లయిన సమయాన్ని వృధా చేయుటయే అవుతుంది. 2000 సం॥ల క్రింద మనకు ఇవ్వబడిన కృప అన్యజనులైన వారు కూడా అంటుకట్టబడి దేవుని రాజ్యమునకు వచ్చుటకు ఆయన తన సేవకులకు ప్రవక్తలకు ఇచ్చిన వాగ్ధానము పాతది. అదే క్రొత్తనిబంధనలో పరలోకరాజ్యంగా (లేక) 7 సంఘకాలాల ముగింపుగా ఎప్పుడైతే 7వ చివరి సంఘ కాలపు దూత తన స్వరమును వినిపించు కాలపు సమయములో దేవుని మర్మము సమాప్తం అగును (నెరవేర్పు జరుగును) కనుక యేసుక్రీస్తు వారు రావడానికి మరెంతో సమయం లేదు.

## నోవహు - మోషే - బాప్తీస్మమిచ్చు యోహాను

వర్తమానమునకు బైబిలునకు గల భేదము ఏమిటి? ఇలా చెప్పవచ్చు. ఏమి తేడాలేదు. రెండు ఒకటే అని

ప్రియులారా తప్పకుండా బేధముంది. పరిశుద్ధ లేఖనాలు వాటంతట అవే నిలిచియుంటాయి. వర్తమానము లేఖనాన్ని సూచిస్తుంది. దేవుని గురించిన వర్తమానములు పాత నిబంధన మరియు సంఘకాలముల వర్తమానములు దేవుని ప్రత్యక్షత (లేక) రూపుదాల్చిన దేవుని గురించి సూచించును. దేవుడు లాగోస్ (వాక్యము) తీసుకొని శరీరంగా రూపుదాల్చెను. ప్రతి వర్తమానము దేవుని ధృవీకరించును. వర్తమానము దేవుని గురించిన ఒక భాగమే తప్ప వక్తమానము దేవుడు కాదు.

ప్రతి తరముల ప్రజలకు ఇవ్వబడుచున్న దేవుని వర్తమానము వారికి ఒక జీవమునకు గుర్తు. ఆ గురుతుకు అవతల మరణము రాజ్యమేలును.

నోవాహు వర్తమానమును తీసుకొనండి, ఎందుకంటే నోవాహు దేవుని యొక్క ప్రవక్త. దేవుడు మానవజాతిని నశింపజేయుటకు తలపెట్టిన తన రహస్యప్రణాళికను నోవాహుకు తెలిపెను. నోవాహుకు ఒక వర్తమానము నిచ్చి ఆకాలపు ప్రజలు దేవుని ఉగ్రతా తీర్పును గురించి హెచ్చరింపమనెను. దేవుడు ఆ వర్తమానమునకు ఒక చిహ్నం నిచ్చెను. ఆ గురుతే ఓడ (Token -Ark) నోవాహు వర్తమానము యొక్క సూచన ఏమిటంటే రక్షణ కరణమైన ఓడను గురించి. ఆ వర్తమానము విన్న ప్రతి ఒక్కరు ఆ విధముగా చేయవలసియుంటుంది. విశ్వసించిన ప్రతి వారు క్రమంగా విశ్వాసముంచి వారి రక్షణార్థమై తప్పక ఆ ఓడలో

ప్రవేశించాలి. ఎవరైనా ఆ వర్తమానములో ఉండి దాని యొక్క ప్రత్యక్షతలు లేకుండా ఉంటారో వారును వర్తమానమును తిరస్కరించిన వారితోపాటు నశించుతారు. మోషే కాలమునందు కూడా దేవుడు తన ప్రణాళికను మోషేకు తెలియపరచెను. ఐగుప్తులో బానిసత్వములో ఉన్న ఇశ్రాయేలీయులు ప్రజలందరి యెదుట భయంలేకుండా సాక్ష్యమిచ్చాడు. దేవుని విమోచన ప్రణాళికను వినకపోతే దేవుని న్యాయపు తీర్పును గురించి కూడా చెప్పాడు. వర్తమానము ప్రకటించబడినది. ఆ గురుతేమిటంటే అది రక్తము దానిని ప్రతి విశ్వాసి కూడా రెండు ద్వారపు కమ్ములపైనను కిటికీ కమ్మెలపైనను చల్లవలసియున్నది. ఆ రక్తమే వారికి రక్షణ కరమైనదిగా ఉంది. ఆరాత్రి ఐగుప్తు దేశమందు ప్రవేశించిన మరణ దూత నుండి కాపాడును. అయితే ఇక్కడ నాకు మోషే వర్తమానము విన్న మోషే విశ్వాసులు ఏలా ప్రవర్తించి ఉంటారో దానిని చూస్తున్నాము. బహుశా ఈ రోజున బ్రెన్హాంగారి వర్తమానపు విశ్వాసులవలెనే ఉండియుంటారు. వారు ఒకరితో ఒకరు ఇలా చెప్పియుంటారు. "అవునండి నేను మోషే వర్తమానము నందు నమ్మకముంచాను. ఆయన ఒక గొప్ప ప్రవక్త ఆయన మాటలాడిన ప్రతిమాట నేను నమ్ముతాను. నేను తప్పకుండా ఆ యొక్క వర్తమానముతో నిలిచియుంటాను" అయితే వారు ఏమి చేయమని చెప్పెనో దానిని మాత్రము వారు చేయకయుంటారు. వారు ఆ రక్తము క్రిందకు రావలసియున్నది. వారు ఒక వేళ ఆ వర్తమానము విన్నప్పటికి వారి జ్యేష్ట సంతానము మరణించెను. ఎందుకంటే నోవాహు కాలంలో ఉన్నవారివలెనే వారు విన్న వర్తమానము యొక్క ప్రత్యక్షతను వారు పొందలేదు కనుక వారు తమ విశ్వాసమును ఆ వర్తమానము పట్ల ఉంచలేకపోయారు. వారు దానిని స్వరరూపంలో విన్నారు rhema కాని వారు ఆ rhema యొక్క ప్రత్యక్షతను Logos పొందలేక వారి ప్రవక్త వర్తమానమును బట్టి దేవుని మొదట వారు నడవవలసిన రీతిగా నడవలేకపోయారు.

బాప్తీస్మమిచ్చు యోహాను తెర మీదకు వచ్చినపుడు కేకలు వేయుచు సాక్ష్యమిచ్చెను. ఇశ్రాయేలీయుల మధ్యకు వచ్చెను. ప్రభువు రాకడకు మార్గము సిద్ధపరచ పిలుపునిచ్చెను. మెస్సయ్యని కలవటానికి సిద్దపడియుండమని చెప్పెను. దేవుడు మన ప్రభువు నాకిచ్చిన ప్రత్యక్షత ఏదనగా మన పాపములను తీసివేయువాడు మీ మధ్యకు వచ్చియున్నాడు. మారు మనస్సుపొందండి అని పలికెను. తరువాత ఒక రోజు ఆయన యేసుక్రీస్తును చూపించెను. అదిగో దేవుని గొఱ్ఱెపిల్ల ఆయన యొక్క ఇద్దరు శిష్యులు ఆ మాటలు విని యేసుని వెంబడించెను. (యోహాను 1:35-37) ఆమేన్

ఒకడు తాను సరియైన రీతిగా వినినపుడు అతడు సరియైన రీతిగానే చేయును. బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యులు వర్తమానములో నిలిచియుండిరి. వారెంత కాలము బాప్తీస్మమిచ్చు యోహానుతో కలసివుండిరో వారు వాక్యమును (Logos) ఆయన ప్రసంగముల ద్వారా వినుచుండిరి. ఇప్పుడు వారు ఒక వ్యక్తిని పరిచయం చేయవలసియున్నది. అది ఎవరిగురించి వారు చెప్పుచుండిరో ఆయనను వారు పరిచయం చేయవలసియున్నది. ఆ వెంటనే వారు దేవుని గొఱ్ఱెపిల్లను వెంబడించారు. గమనించండి వారు ఆయనను విడుచుటకు

వెనుకాడలేదు. తరువాత యోహానుగారి ప్రసంగాలను మరల మరల జ్ఞాపకం చేసుకోలేదు. అంతేకాదు బాప్తీస్మమిచ్చు యోహాను ఇలాగు చెప్పెను. ఆలాగున చెప్పెను అను స్థితిలో వారులేరు. వాక్యమును గ్రహించునంత వరకు వర్తమానికునితో వుండిరి. బాప్తీస్మమిచ్చు యోహాను వర్తమానికుని గురించి చెప్పుచుండెను. ఆయనే నిబంధనా వర్తమానికుడు (Ark of the covenent) అని వారు ఖచ్చితంగా తెలిసికొనివుండిరి. వారు సరియైన స్థితిలో వున్నారు. అప్పుడు బాప్తీస్మమిచ్చు యోహాను (మలాకీ 3:1, 4:6 మరియు యెషయా 40:3లో చెప్పబిడిన నిబంధన వర్తమానికుడు) వాక్యమైన దేవుడు అక్కడ ప్రత్యక్షపరచబడెను కదా, కనుకనే వారి ప్రవక్త ఇప్పుడు తగ్గవలసియున్నది. దేవుని గొఱ్ఱెపిల్ల హెచ్చింపబడవలసి యున్నది. (యోహాను 3:30) (ఒక మనుష్యుడు ఇద్దరిని సేవించలేడుకదా)

మరి ఇప్పుడు ఆశ్రయం ఎవరు? నోవాహా? మోషేనా? బాప్తీస్మమిచ్చు యోహానా? లేక వారి వద్దకు తేబడిన వర్తమానమా? లేక ఆయా ప్రవక్తలు బోధించిన విషయాలను వారి అనుచరులు ముద్రించిన పుస్తకాలా? వాటిలో ఏది నిజమో మీరు చెప్పలేకపోతే ఇంకా మీరు పరిశుద్ధ లేఖనాలను గ్రహింపు పూర్వకంగా నేర్చుకోవలసియున్నది.

## పునరుద్ధరించుట

పునరుద్ధరించబడిన వాక్యము అను మాట అనగా చాలా తేలికగా ప్రసంగాలలో, పాటలలో సాక్ష్యములలో చెప్పబడుట ద్వారా సత్యము విశ్వాసుల జీవితాలలోనికి వచ్చుచున్నది. మనం సాధారణంగా వినే మాట ఏమిటంటే దేవుడు మన కోసం ఒక ప్రవక్త వర్తమానికుని ద్వారా తన వాక్యమును మరలా ఉద్ధరించుటకు పంపెను అని. “మనము పునరుద్ధరించబడిన వాక్యము కలిగియున్నాము” ఇది రెండు విదాలుగా చెప్పబడుచున్నది. (గమనిక: తప్పైన రీతిగా చెప్పబడుట వలన బైబిలులోని వాక్యమును సరియైన స్థానంలో ఉంచకపోవుట చేయనందున ఏమి జరుగుచున్నదో చూద్దాము. దీనిలో ఏది సరియైనదో చెప్పండి. “దేవుడు శరీరంగా మారెను (లేక) వాక్యము శరీరముగా మారెను” మరియు దేవడు వాక్యమైయుండెను లేక దేవుడే వాక్యము.

ఒక కథనాన్ని లేక ఒక అంశమును విపరీతమైన విధముగా వాడుటవలన దేవుడు చెప్పదలచిన విషయము యొక్క చిత్రము తప్పైనదిగా వుంటుంది. నేను గమనించిన దానిని బట్టి అనేకులకు పునరుద్ధరించబడిన వాక్యము అను మాటను సరిగ్గా అర్థము చేసుకొనలేక పోవుచున్నారు. లేఖనాలలోని కొన్ని వచనాలు పునరుద్ధరణ లేక తిరిగి ఏర్పరచుట పూర్వపు స్థానము (స్థితి)లో వుంచుట అని అర్థం (మత్తయి 17:10-13 మరియు అ.కా. 3:19-21) ఈ వచనాలకు తరచుగా తప్పైన రీతిగాను మరొక అర్థముతో బోధించుచున్నారు.

యేసుక్రీస్తు వారు మరియు పేతురు చెప్పిన వాటిని బట్టి కొన్ని ప్రశ్నలు వేసుకొని చూద్దాం:

యేసుక్రీస్తు: ఏలియా వచ్చును అను మాట నిజమే ఆయన వచ్చి సమస్తము చక్కబరచును

పేతురు: పరలోకమునుండి వచ్చి సమస్తమును చక్కదిద్దువాడు... యేసుక్రీస్తు

మరి బ్రదర్ బ్రెన్హాం గారు సమస్త విషయములను చక్కదిద్దెనా? అయితే ఆయన చక్క బరచిన విషయాలు ఏమిటి?

ఆయన చక్కబరచిన విషయము వాక్యమైన దేవుడు. అవన్నీకూడా వేరు వేరు సంఘములు స్వీకరించని సత్యమైన సిద్ధాంతములేనా ఈ విషయాన్ని నిజ సంఘమును గుర్తించేనా విశ్వాసులలో అనేకులకు ఈ విషయాలపైన సరియైన అవగాహన లేకపోతున్నది.

సరే! మనం ఆలోచన చేద్దాం, దేవుని వాక్యము తన మొదటి స్థితిని పోగొట్టుకొనుట నిజమేనా? అప్పుడు బ్రదర్ బ్రెన్హాం గారి ద్వారా వధువునకు కావలసిన వర్తమానం బ్రెన్హాం ద్వారా పునరుద్ధరించబడినదా? (లేక) (క్రీస్తు యొక్క వధువు నిజ సంఘము) అనగా ఆది సంఘము నుండి తొలగిపోయిన స్థితిలో వధువు వుండెనా? దేవుని వాక్యము ద్వారా పునరుద్ధరింపబడినది ఆమెనా?

దేవునియొక్క వాక్యము పోలేదు. అది ఎన్నటికీ జరుగదు. వాక్యమనగా దేవుడు తనను తాను వ్యక్తపరచుకొనినది. అయితే సంఘమే సంఘకాలములలో లోకసంబంధపు కూర్పులను అంగీకరించి మనుష్యుల రీతులను కలిపి దేవుని వాక్యమును పోగొట్టుకొనినది. అలాంటి సమయములో అనగా నేటి కృపాసమయములో దేవుడు తన ప్రజల వద్దకు ఒక ప్రవక్తను వర్తమానికుని ఏలియా ఆత్మతో నింఅపబడిన వాడిని దేవుని పిల్లల హృదయాలకు దేవుని వైపు త్రిప్పుటకును ఖచ్చితమైన వాక్యముతో నిలుచుటకును తండ్రులైన అపోస్తరుల విశ్వాసమును మరలా పొందుటకునూ పంపెను.

ఈ అపోస్తలులైన తండ్రులు వారి పిల్లలు ఎవరనగా ఎవరైనా 2000 సం॥నాడు బాప్తీస్మము ఇచ్చు యోహాను ద్వారా ప్రకటించిన సువార్తను విన్నవారే. ప్రవక్త ఏలియా సంఘమునకు ఇచ్చిన వర్తమానమును మరల దేవుని నిజమైన వాక్యమును వధువుకి ఇవ్వడమే పునరుద్ధరించిన (అపోస్తలులు ఏమి బోధించారో దానిని బోధించుట) భయంకరమైన దేవుని ఉగ్రత రాకముందు ఇది జరగాలి.

## యూదులు - అన్యులు

పై లేఖన వచనాలలో యేసుక్రీస్తు వారు పేతురు గారు ఈ మాటలను అన్యజనులతో మాత్రమే మట్లాడటం లేదు. యోవేలు గ్రంథంలోని 1,2 అధ్యాయాలలో చెప్పబడిన రీతిగా పూర్వపు స్థితిని కల్పించవలసిన యూదులైనటువంటి వారితో మాట్లాడుతున్నారు.

బైబిలు చరిత్ర ప్రణాళిక ఇశ్రాయేలీయులు దేవుని యొక్క ఎన్నుకోబడిన ప్రజలు. అన్యజనులు కారు కనుక వారు ఏమి నష్టపోరు. ఎప్పుడైతే యూదులు సువార్తను తిరస్కరించారో దేవుడ తనకొరకు సంఘము కొరకు అన్యులైన ప్రజలను పిలిచాడు. గమనిస్తే అన్యజనులు ఏమి పోగొట్టుకోలేదు. కానీ వారు రక్షకుడైన యేసుక్రీస్తు వారిని పొందుకున్నారు. అన్యుల సంఘము ఎప్పుడైతే వాక్యమునుండి తప్పైనరీతిగా తప్పిపోయినదో అప్పటికీ వారేమి

పోగొట్టుకున్నారో వారికి వారే కోల్పోతారు. వాక్యమును వారు పోగొట్టుకొనుటకు దేవుడు మరలా వారిని వాక్యము కొరకు ఉద్ధరిస్తాడు. అయితే ఇది వాక్యమును పునరుద్ధరించుట కాదు కానీ వధువును వాక్యము కొరకు చక్కబరచుటగా వున్నది.

## సంపూర్ణత

అమెరికా, కెనడా దేశపు సేవకులిచ్చిన నిర్లక్ష్యము మాటలను (వ్యాఖ్యానాలు) గమనించండి: బ్రదర్ బ్రెన్హాంను The Absolute గా చెప్పారు. దీనితో పాటు ఆయన కొటేషన్స్ ను "The Message and the messenger can not be separated" చెప్పారు. పై రెండు లేఖనాలను వారి తీర్మానాలను పరిశీలించండి. వారు ప్రయత్నము దేనికంటే ఆయన వర్తమానము ఖచ్చితమైనది గనుక బ్రెన్హాం ఖచ్చితమైనవాడు అందువలన వర్తమానము ఖచ్చితమైనది గనుక వర్తమానికుడు ఖచ్చితమైనవాడే కనుక ఖచ్చితమైన అధికారం ఉన్నదని అదే పరిపూర్ణమైనది ఉరీము తుమ్మీములాగా అని అంటున్నారు. ఇది నిస్సందేహంగా అబద్ధము. (మనం ఆశ్చర్యపడవలసినదేమి లేదు ఎందుకు మీరు వారికి విలియమ్ మారియన్ బ్రెన్హాం పేరుతో బాప్తిస్మమిచుచున్నారు, కొందరైతే ప్రభువైన బ్రెన్హాం క్రీస్తు అను పేరుతో ప్రార్థన కూడా చేయుచున్నారు. ఎంత దేవదూషణ దీనికి గల కారణం టేపు చేసిన వర్తమానములను పరిపూర్ణమైనదిగా భావించి అనుసరించుట వలన ఇలా జరుగుచున్నది.)

వీరి వంటి అనేకమంది వర్తమానపు విశ్వాసులు సాయంకాలపు వర్తమానికుడు అనే ప్రసంగం ఒక పూర్తి వాక్యమని నమ్ముచున్నారు. వీరంతా కూడా టేపులంగాను బ్రదర్ బ్రెన్హాం పుస్తకాలతోను పరిపూర్ణమైనదిగా భావించువారు కలరు. అయితే సాయంకాలపు వర్తమానము అనునది ఒక ప్రసంగమని మనలను వాక్యమువైపు జీవముగల క్రీస్తువైపు, పూర్ణవాక్యమైన దేవుని వైపు నడిపించేది. ఏవరైతే లేఖనాలను "The Absolute" గా భావించి, వాటిని పరిశోదిస్తారు. మీరు లేఖనాలలో నిత్య జీవముగలదని నమ్ముచున్నారో ఆ లేఖనాలు నన్ను గూర్చి సాక్ష్యమిస్తున్నాయని (యోహాను 5:39) ఆమేన్

ఒక వేళ ప్రవక్తే The Absolute అనే మాట నిజమే అనుకుంటే పా.నిబంధన యొక్క ప్రవక్తలందరు కూడా ఆ సమయంలో ప్రజలకు దేవుళ్ళే అయివుండాలి. వారంతా కూడా యెహోవా ఈలాగు సెలవిచ్చెను. అను దానితోనే వచ్చియున్నారు. అయితే వారెవరు Absolute కాదు వారు దేవుళ్ళు అయివుండలేదు కాని ప్రతివాళ్ళు వాక్యము ప్రత్యక్షమైన దేవుళ్ళుగా ఉన్నారు. (యోహాను 10:35, 1:1) "ప్రవక్త అనువాడు దైవ వాక్యమునకు మధ్యవర్తిగా మాత్రమే వున్నారు కానీ దేవుని వాక్యమునకు దైవమానవులుగా కాదు.

## విలియం మారియన్ బ్రెన్హాం 7వ నక్షత్రమా? - పగటిచుక్కా?

దేవుని ప్రియ శిష్యుడైన యోహాను ప్రభువు దినమున దేవుని ఆత్మతో నిండి చూచిన దర్శనం ఆయన 7 బంగారు దీప స్థంభముల మధ్య వున్న మనుష్యకుమారుని చూసెను. ఆయన తన కుడిచేతితో 7 నక్షత్రములను పట్టుకొనివుండెను. మనకు తెలుసు ఆ 7 నక్షత్రములు

కూడా 7 సంఘకాలములకు చెందిన 7 వర్తమానికులని ఆ 7 బంగారు దీప స్థంభము 7 సంఘకాలములని మనకు తెలుసు ప్రకట 1 చదవండి ప్రభువైన యేసుక్రీస్తువారు ఆ 7 నక్షత్రములను తన కుడిచేత పట్టుకొనివున్నాడు. అనగా ఆ 7 నక్షత్రములకు ఆయన యజమానిగా నున్నాడు.

ఇప్పుడు ప్రతి సంఘకాలపు ముగింపు సమయములో అంత్యక్రీస్తు ఆత్మ దేవుని ప్రజలపైన పడినపుడు సత్యము యొక్క మార్గమును చూపటానికి ఒక నక్షత్రం పంపబడుట జరిగెను. ఆ నక్షత్రం సత్యమును సూచించవలసినదిగా వుండవలెను. అంతేకాని ఆ నక్షత్రాలు తమను తాము చూపించుకొనుట (సుచించుకొనుట)కు కాదు నక్షత్రమున్నియుకూడా సూర్యుని నుండి వెలుగును గ్రహిస్తాయి. వారు పగటి కాంతిని ప్రతిబింబించు వాటిగానే వుంటాయి. పగటి చుక్కని అవి సూచిస్తాయి.

బ్రదర్ బ్రెన్హాం ఆలాంటి 7 నక్షత్రాలలో సత్యమును గురించి సూచించు 7వ నక్షత్రంగా వున్నాడు. ఆ వరుసలో చివరివానిగా వున్నాడు. ఆయన తన సంఘము కొరకు రాబోవు పగటి నక్షత్రానికి ముందువానిగావున్నాడు.

ఆయన తన కంటే ముందు వచ్చిన వారి కంటే తేజస్సుకల వానిగా కూడా ఉండి రాబోవు దేవుని కుమారుని గురించిన వర్తమానముతో పంపబడెను. దీనివలననే బహుశా వర్తమానపు ప్రజలు ఆయననే కుమారుడని తలంచుచున్నారేమో.

సాధారణ రీతిగా మనం ఆ నక్షత్రాలను పరిశీలించుదాము సాయంకాలపు నక్షత్రము, ఉదయకాలపు నక్షత్రముగా వుంటుందా? గమనించండి. నక్షత్రాలు రాత్రి సమయంలో మాత్రమే వెలుగిస్తాయి (మనమిక్కడ ఖగోళశాస్త్రం గురించి కాదు కాని రాత్రి పగలును గురించిన విషయాన్నే చూద్దాం) ప్రసంగి గ్రంథంలో వ్రాయబడినది మనకు తెలుసుకదా. ప్రతిదానికి సమయం కలదు. ఆకాశము క్రింద కల ప్రతిదానికి ఒక సమయం కలదు. కనుక అలాగే నక్షత్రాలు పూర్తి అంధకారములో గొప్పగా వెలుగిస్తాయి. అవి పగటి వెలుగులో కనిపించవు. ఎందుకని? సూర్యుడెపుడు తన మహిమను ఇతరమైనవాటితో కలిపి పంచుకోడు. (యెషయా 42:8, 48:11) తనదైన మహిమనే వెదజల్లుతుంది. (గమనిక: ఇది క్రీస్తునుండి ఎన్నికైన వారు పొందుబోవు మహిమను గురించికాదు. వారు ఆయన శరరముగా మారుటకు కారణమైన మహిమ) ఈ పగటి నక్షత్రం అన్ని నక్షత్రాలపై యజమానిగా ఉండి వాటిని అజమాయిషీ చేస్తుంది. ఇంకా చెప్పాలంటే నక్షత్రాలు వెలగటానికి కావలిఎసన సమస్తమును ఇస్తుంది. ఇప్పుడు 7వ నక్షత్రాన్ని ఎవరైతే తిరస్కరిస్తారో వారు పగటి సూర్యుని తిరస్కరించినట్లే. మరియు ఎవరైనా నక్షత్రపు స్థాయిని మించి పగటి సూర్యుని స్థానమునకు తేవడం చేసినా అది దేవ దూషణే అవుతుంది. ఏడవ నక్షత్రమైన బ్రదర్ బ్రెన్హాం అపోస్తలులు విశ్వాసులలోనికి వధువును నడిపించడానికి సంఘమువద్దకు పంపబడెను. ఆయనకివ్వబడిన వర్తమానము "మరియు ఇంతకంటే స్థిరమైన ప్రవచన వాక్యము మనకున్నది. తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది. దానియందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు." (పేతురు 1:19)

దేవునికి స్తోత్రము "ఎందుకనగా చీకటి గతించుచున్నది, సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది." (1యోహాను 2:8)

## ప్రత్యక్షమైన వాక్యము

స్నేహితుడా పరిరూర్ణమైనవాడు అధికారముగలవాడు సంపూర్ణమైనవాడు పొరపాటు లేనివాడు ఉరీము తుమ్మీము అయినవాడు ఒకే ఒక్కడు కలడు ఆయన ఎవరో కాదు దేవడే తనకు తాను శరీరరూపు దాల్చిన యేసుక్రీస్తు. ప్రత్యక్షత అనగా మరేదో కాదు అదేదో ఆకాశం నుండి రాదు ప్రవక్తకు కలిగిన ప్రత్యక్షత వ్రాయబడిన పరిశుద్ధ లేఖనాల నుండి కలిగినదే ప్రత్యక్షపరచబడిన వాక్యమంటే అది రికార్డు చేసిన టేపులు కాని ప్రసంగాలుకాని కాదు. వాక్యప్రత్యక్షత అంటే దేవుని యొక్క వ్యక్తం చేయబడిన ఆలోచన (భావం) అదే దేవుని వాక్యపుప్రత్యక్షత దానినే దేవుడు తన పరిశుద్ధ గ్రంథములో దాచి వుంచెను. పరిశు ద్ధగ్రంథము వ్యక్తపరచబడిన దేవుని ఆలోచన (Logos) ను అక్షరరూపంగా ఏర్పరచినది (Rhema) ఒక మర్మమును ఎదురైనపుడు దానిని అర్థం చేసుకోలేని డినామినేషన్ క్రైస్తవులు ఏమి చెబుతారంటే అది రహస్యం అది మనం తెలుసుకోకూడని విషయం అని చెప్పుట వలన ప్రత్యక్షపరచ బడకుండుట జరుగును. ఆయన ఎప్పుడైతే మన ఆత్మీయనేత్రం తెరచినపుడు దానిని చూస్తాము అదే ప్రత్యక్షత అంటే దాచబడిన సత్యమును చూచుట అంతవరకు అది వ్రాయబడిన అక్షరరూపంగా వుంటుంది. అయితే దానికి ఒక అక్షరాన్ని కలుపుకూడదు లేక దానినుండి ఏది తీసివేయకూడదు. ఆమేన్. కావున ఎవరైనా బ్ర. బ్రెన్హాంని సంపూర్ణతగా భావిస్తే అలాంటి వారు నిశ్చయంగా అంత్యక్రీస్తు ఆత్మ ద్వారా నడిపించబడుచున్నవారని గ్రహించాలి.

## పలుకబడిన వాక్యము

కొందరు విశ్వాసులు బ్రదర్ బ్రెన్హాం గారి ప్రసంగములలో పొరపాట్లు లేనివని చెబుతారు ఎందుకంటే ఆయన ప్రసంగాలలో అంతా సత్యము పలుకబడిన వాక్యమని చెబుతారు. వారి భావనకు ఆధారంగా ప్రవక్త చెప్పిన ఈ కొటెషన్ వాడతారు "పలుకబడిన వాక్యమే మూల విత్తనము" ఈ విధమైన Shallowness వంటి గ్రహింపు తప్పైనదిగా వుంటుంది. మోషే, పేతురు వంటి నిజమైన దేవుని సేవకులు గతకాలపు లేక నేటి సేవకులు కూడ "పలుకబడిన వాక్యము" యొక్క అనుభవమును వారి జీవితాలలోను కలిగియున్నారు.

పలుకబడిన దేవుని వాక్యము మూల విత్తనమైయున్నది. యేసుక్రీస్తు ఆ యొక్క మూల విత్తనముగా వాక్యమైన దేవునిగా యున్నాడు. క్రీస్తు అవతారం (Logos) భూమికి పునాదులు లేక మునుపే దేవుని ఆలోచన ద్వారా కలిగిన పలుకబడిన వాక్యము. మరియు రోమీయుల క్రొవ్వొత్తి పోలికలోవలె అది కరిగించు భూమ్యాకాశములను సృజించెను. అప్పుడు ఈ లోగోస్ (అదృశ్యముగా వున్న వాక్యము) మానవ రూపం దాల్చెను. యేసుక్రీస్తు అను పేరు ఒక మనుష్యునియందు దేవుడు అవతరించాలంటే ఆ మనుష్యుడు దేవుని మహిమను

కలిగియుండాలి. ఇప్పుడు వ్రాయబడిన వాక్యమైన దేవుని యొక్క ఆత్మవలననే ఈ ప్రత్యక్షత మనకు కలుగుతుంది. పరిశుద్ధలేఖనాలు దేవునిచే ప్రేరేపించబడి వ్రాయబడిన పలుకబడిన వాక్యము (హెబ్రీ 10:7, యోహాను 5:39) వాటి యొక్క రహస్యములు పరిశుద్ధాత్మ తెలుపునపుడే మన సంఘమునకు గ్రహింపునకు వస్తాయి. ఈ విధముగా ప్రత్యక్షపరచబడిన దానినే వాక్యపు ప్రత్యక్షత అని అంటారు.

## మలుపు తిరుగుట

ప్రవక్త యొక్క పరిచర్యతో వున్న అనేకమంది సేవకులు దేవుని చేత ఆశీర్వదించ బడినారు. వారు మరొక క్రొత్త పరిచర్యకు వెళ్ళలేని స్థితిలో ఉన్నారు. దీనికి గల కారణం ఏమిటంటే బ్రదర్ బ్రెన్హాం చివరి ఆఖరి ప్రవక్త అయినందున ప్రవక్త వర్తమానికుడు అయినందున మరి యే పరిచర్య తమను ముందుకు నడిపించలేదని గ్రహించారు. ఇది నిజము. అనేకమంది తమ విశ్వాసమును 5 ఫోల్డ్ పరిచర్యలో వుంచారు. అయితే నిజానికి వారు దీనిని పెదవులపైననే దానిని నమ్ముచున్నారు. కాని నిజంగా దేవుని యొక్క ప్రత్యేకమైన వరముల ద్వారా దేవుడేమి చేస్తాడనేది వారికి ప్రత్యక్షత కలుగలేదు. ఇప్పటికి అనేకులు 5 విధముల పరిచర్య అంటే ఏమిటో తెలియదు. చాలా తక్కువ మంది మాత్రమే దీనిని గుర్తించారు. 5 విధముల పరిచర్య ఒక్క బ్రెన్హాంగారి ప్రసంగాల టేపులలో నుండి వచ్చినదని చెబుతారు తప్ప పరిశుద్ధ లేఖనాలలోని విషయాలనే బ్రదర్ బ్రెన్హాం చెప్పినట్లుగా గ్రహించలేకవుంటున్నారు తప్ప తలలో మెదడుగల వారిగా లేరు. (మత్తయి 23:33, లూకా 13:22)

పాత నిబంధన సేవకులైన మోషే, యెహోషువాలను పోలిన సేవకులు కలరు. అనేకమంది విశ్వాసులు నమ్మే విషయం ఏమిటంటే బ్రదర్ బ్రెన్హాం దేవుడు ఎన్నుకొనిన ప్రజల విడుదలకొరకైన వర్తమానముతో వచ్చెనని నమ్మెను. అయితే ఇంకా ఆయన మరణమునుండి యెహోషువ పరిచర్యను గురించిన అవగాహన కలుగలేకపోవుచున్నారు. (యెహోవా – రక్షకుడు – యెహోషువా – యేసుక్రీస్తు) వాగ్దాన దేశములోనికి దేవుని ప్రజలను మోషే నడిపించలేక పోయారు. యెహోషువా వారిని నడిపించారు. కనుక నిజంగా క్రీస్తు వధువుకు పరిపూర్ణత బ్రదర్ బ్రెన్హాం ద్వారా కలుగలేదు. (కొందరు బ్రెన్హాం వర్తమానము అనగా The Spoken Word పుస్తకాలు టేపులు ఎత్తబడే విశ్వాసమును తమకు కలుగచేస్తున్నట్లు నమ్ముచున్నారు. నాకు ఆశ్చర్యము కల్గించే విషయం 1000 పైన గల ప్రసంగాలు విని, చదువుట నలన ఎవరైనా ఎత్తబడే విశ్వాసం కలిగే అవకాశముందా) ప్రవక్తయొక్క, అపోస్తలుల యొక్క ప్రసంగాల వలెనే బ్రదర్ బ్రెన్హాంకూడా ఖచ్చితమైన వర్తమానమే అంతమాత్రాన ఇది వధువుకు సిద్ధపరచేమాత్రం కాదు ఇది ఒక పునరుద్ధరించే వర్తమానము (ఇది వేరుపరచి మరియు పునరుద్ధరించేది)గా వుంది. మొదట ఎన్నికచేయబడిన వారిని వేరుపరచి పునరుద్ధరించి సిద్ధపరచును. మన ప్రభువైన యేసు, మన యెహోషువా ఇప్పుడు మన నాయకునిగా ఉండి మనలను నడిపిస్తూ తన వధువును వాగ్దానము చేయబడిన

వాక్యమైన దేవుని ద్వారా సిద్ధపరచుచున్నాడు అయితే అనేకమంది దీనిని నమ్మలేక పోవుచున్నారు.

దీనిని వ్యతిరేకిస్తూ ఒక నైజీరియా సేవకుడు బ్రదర్ బ్రెన్హాం కొటేషన్లు చెబుతూ యెహోషువా పరిశుద్ధాత్మకు సాదృశ్యమని సంఘమును ఆయనే నడుపుచున్నాడని అనుకుంటే పరిశుద్ధాత్మ మరియు క్రీస్తు ఒక్క వ్యక్తిత్వము కాదా? ఎంత గ్రుడ్డి నాయకుడు ప్రభువు యొక్క "Parousia" గురించి తెలియక బహుశా అతను త్రిత్వమునకు చెందిన వాడుకావచ్చు?

అనేకమంది విశ్వాసులు టేపులగురించి Spoken word పుస్తకాలను సూచిస్తూ యెహోషువా గ్రంథములో వ్రాయబడినట్లుగా యెహోషువా పరిచర్యను పోల్చుతారు. సరే అనుకుంటే యెహోషువా దేవుడు హెచ్చరించాడు కదా మోషే యొక్క ఆజ్ఞలను విడువక నడవుమని చెప్పెను.

దీనిని మనం అంగీకరించాలి. అయితే ప్రవక్త యొక్క ప్రతి మాట కూడా మోషే చేత ధర్మశాస్త్రం వ్రాయించిన దేవుని ఊపిరి దేవుని ప్రేరేమణవంటిదని అనుకుంటున్నారు. సత్యమును చూచుటలో విఫలం అవుతున్నారు. యెహోషువా కూడా మోషే మాట వినవలసియున్నది (యెహోషువా 1:16-18) దేవుడు యెహోషువాతో వుండి నూతన పరిచర్య నిచ్చి నడిపించిన విషయం మనం గ్రహించాలి. మోషే యొక్క ధర్మశాస్త్రాన్ని బాగుగా అధ్యయనం చేసిన యెహోషువా వాటిని అనుసరించుచు దేవుని నాయకత్వంలో చక్కగా నడిచెను. అప్పుడు దేవుడు యెహోషువాకు ఇశ్రాయేలు పిల్లలను యోర్దాను ఎలా దాటించాలో తెలిపెను. మోషేకు ఇవేవి తెలియపరచుట జరుగలేదు.

ఇప్పుడు మనం బ్రెన్హాం వర్తమానము గల యెహోషువా పరిచర్యలో ఉన్నాం. దానిని కొందరు అంగీకరించరు అయినా ఇది సత్యం. ఇక మాదిరి చూద్దాం. (2పేతురు 1:19) నేను ఆత్మీయంగా దీనిని (a light that shineth in a dark place) 7వ నక్షత్రపు వెలుగు గాను చీకటి కాలమైన లవోదికయ సంఘకాలంలో వెలుగుచున్న కాంతిగాను చెప్పవచ్చు. ఆ వెలుగు తనదైన ఒక వర్తమానమును రాబోవు పగటి సూర్యుని గురించి దానిని కలిగియుంటుంది. అదికూడా ఆదిమ సంఘ కాలమునకు చెందిన వెలుగు వంటిదిగానే వుంటుంది. (1యోహా 1:5, 9) ఈ వెలుగు అరుణోదయమగుటకు ముందు కనబడే వెలుగువంటిది. దీనిని గ్రహించుట మనకు సాధ్యమైతే సంఘశాఖలు చీకటి అయోమయపు మతశాఖలు చీకటి ఆత్మల యొక్క ప్రభావము నుండి దూరమవుతాయి. అన్నింటికన్నా మనం పగటి సూర్యుని వెలుగులో నడవవలసి వున్నాం. దేవుని యొక్క వాగ్దానమును రెండంచులు పదునైన ఖడ్గముతో యెహోషువా తనకిచ్చిన ఉదయించుచున్న (raising Gifts) వరములతో క్రైస్తవ విశ్వాసమును కప్పుతున్న చీకటి నుండి మనలను నడిపించును. ఆమేన్. రక్షణ ఒడ మన మధ్య వున్నది. పగటి వెలుగుతో పాత యెహోషువా వారిని నడిపించెను. (యెహోషువా 3,6,7,8,10 చదవండి) అదే యెహోషువా నేడు సంఘమును నడుపుచున్నాడు.

అవును నాకొరకు చీకటి రాత్రి ముగించబడినది. మరి మీ చీకటి కూడా తొలగించ బడినదా? పగటి సూర్యుడు నీతి సూర్యుడు మీ హృదయమున ఉదయించినాడా (మలాకి 4:2) చీకటిలోనే ఉండి సత్యమైన వెలుగు ప్రకాశింపక ఇంకా రాత్రి చీకటి లోనే ఉన్నారా?

## వివాహము - పెండ్లి విందు

*"సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు, ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొని యున్నది గనుక మనము సంతోషపడి, ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని. మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములను నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను, అవి పరిశుద్ధుల నీతి క్రియలు మరియు ఆయన నాతో ఈలాగు చెప్పెను గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడిన వారు ధన్యులని వ్రాయుము మరియు ఈ మాటలు దేవుని యథార్థమైన మాటలని నాతో చెప్పెను."* ప్రకటన 19:7-9

నిజమైన విశ్వాసి గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ విందునకై ఎదురు చూస్తుంటాడు. అయితే కొందరు యేసుక్రీస్తు 1963లో వచ్చాడని నమ్మేవారు ఇప్పుడే ఆ వివాహ విందులో వున్నట్లు నమ్ముచున్నారు.

సమతుల్యత కోసం ఈ వివాహ మహోత్సవపు విందును గురించిన ఒక లేఖనాను సారమైన అవగాహన అవసరము. బైబిలు ఆత్మావేశము వలన కలిగినది. అనుకోకుండా జరిగినదిగాదు. అసంకల్పితముగా ఒక జంట చేసికొన్న వివాహపు ఫంక్షన్ కాదు. వారు ఇద్దరు మందిరానికి వెళ్ళి సేవకుని చేత వివాహం జరిగించబడి అక్కడ ఒక విందు ఏర్పాటు చేసి ఆ తరువాత ఒక కారులో హనీమూన్‌కు వెళ్ళునట్లు కాదు.

అయితే ఈలాంటి వివాహపు వేడుకలు ఒకరోజు నుండి అనేక రోజులు లేక వారములు జరుగుతాయి (ఆది 29:27. న్యాయా 14:12, చదవండి ఒక స్త్రీకి వివాహానికి సిద్ధపడినప్పటి నుండి లేక ఒక పురుషునికి ఇచ్చే తీర్మానాలు జరిగినప్పటినుండి ఆ స్త్రీ ఆ పురుషుని యొక్క భార్యగా పరిగణించబడుతుంది. అయితే ఇంకా వివాహం కానప్పటికి ఆమె అతని భార్యగా పిలువబడుతుంది. (ద్వితీ 22:23-24, మత్తయి 1:18-19,) ప్రకారముగా ఆస్త్రీ శాస్త్రబద్ధంగా ఆ పురుషుని భార్యగా లెక్కించబడుతుంది.

దేవునికి ఆయన ప్రజలకు గల మధ్య ఆత్మీయ బంధాన్ని గురించి తెలపాలంటే చిత్రరూపంగా చెబితే అది ఒక వివాహముగాను, ఒక నిశ్చితార్థంగాను పోల్చవచ్చు (1సమూ 62:4, హోషేయ 2:19-20, మార్కు 2:19-20)లో చూస్తే, ఆయనే స్వయముగా తనకు తాను పెండ్లి కుమారునిగా పిలచుకొనెను. పౌలుగారి యొక్క వివరణలలో సంఘము అనేది ఒక వధువుగా పెండ్లికొరకు తీర్మానం చేయబడినట్లుగా ఉండెను. (రోమా 7:16, ఎఫెసీ 5:25-33, కొరింథీ 11:2)

కొద్దిమాటల్లో చెప్పాలంటే వివాహపువేడుక అనేది నిర్ణయించిన రోజన ఉదయపు

కాలమునుంచే ప్రారంభమవుతుంది. వధువు స్నానమాచరించి పెండ్లి వస్త్రములలో, ఆభరణములతో ముసుగులో అలంకరింపబడుతుంది. పెండ్లి కుమార్తె తనకున్నంతలో మంచి వస్త్రములను తన స్నేహితుల సమక్షములో స్నేహితులతో సంగీతాలతో బంధుమిత్రుల రాక వారి ఆశీర్వాదములతో సూర్యాస్తమయం జరుగక ముందే పెండ్లి కుమారుడ వస్తాడు. వారు కనుక మత సంభందికులైతే అక్కడినుండి వారు దేవుని మందిరాలకు వెళ్ళి ఆశీర్వాదం పొందుతారు. లేకపోతే వారు పెండ్లి కుమారుని తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి ఆశీర్వాదం పొందుతారు. వారి ఇల్లు సమీపముగా ఉంటే గనుక చిన్నపాటి విందు జరుగుతుంది. ఇదంతా జరిగిన తరువాత వివాహపు జంటకు పెండ్లి కుమార్తె ఇంటి వద్ద విందు ఏర్పాటు చేయబడివుంటుంది. ఆ రాత్రి వారిని ఒక ప్రత్యేకమైన గదిలో ఉంచుతారు. పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె ఇరువురు ఒకరినొకరు అర్థం చేసికొనుటకు సహాయపడుతుంది. మరల మరుసటి ఉదయమునుండి వివాహపు వేడుక ప్రారంభమవుతుంది. సందె చీకటి వరకు ఇది జరుగుతుంది. పెండ్లి కుమారుని తండ్రి ఇంటివద్ద ఒకరోజు జరిగిన కొన్ని దినములు జరిగినా గొప్పగా జరుగుతుంది. అయితే లేఖనాలు మాత్రం దీనినంతటినీ ఒక్కమాటలో పెండ్లి విందు అనే మాటతో చెప్పడం జరిగింది. నిజానికి ఆ విందు విందులకే విందు ఒక ఘనమైన విందుగాను పెండ్లి కార్యమునకు చెందిన చివరి వేడుకగావుంటుంది.

నిశ్చితార్థము నుండి వివాహము వరకు ఒక మధ్యవర్తియైన స్నేహితుని ద్వారా జరిగిస్తుంటాడు అతనిని పెండ్లికుమారుని స్నేహితునిగా పిలుస్తారు. (యోహాను 3:29) (పెండ్లికుమారుడు అనే మాటకు అర్థం వధువుకు మాత్రమే సొంతమైనవాడు అని అర్థం) ఇప్పటి ఈ కాలపు సమయానికి 7వ సంఘకాల వర్తమానికుడే పెండ్లికుమారుని స్నేహితుడుగా వున్నాడు. వధువుకు తన వర్తమానికుని ద్వారా మెస్సేజ్‌ను పంపినాడు.

బాప్తీస్మమిచ్చు యోహాను కూడా తన కాలమునందు ఈలాంటి స్నేహితుడే (అనగా పెండ్లికుమారుడు యొక్క) తన బాధ్యతను చక్కగా నిర్వర్తించెను. బ్రెన్హాం కూడా (యోహాను 3:30)లో చెప్పబడినట్లుగా బ్రెన్హాం కూడా చక్కగా నెరవేర్చెను. ముందుగా వచ్చిన యోహాను ద్వారా ప్రజలకు దేవుని వాక్యమును వెల్లడిచేసెను. ఆయన వర్తమానమును గ్రహించిన వారంతా యేసుక్రీస్తు వారితో నడచిరి. ఆయన శిష్యులుగా మరియు బాప్తీస్మమిచ్చు యోహాను విశ్వాసులను వధువుగాను యేసుక్రీస్తును పెండ్లికుమారునిగా వర్ణించెను. దీని వలన ఆమె దేవుని వాక్యమునకు నిశ్చయమైయున్నది. అటుతరువాత కొద్ది కాలానికి బాప్తీస్మమిచ్చు యోహాను సమయము ముగిసినది. వయన వర్తమానములను అందజేసి తన పనిని ముగించెను. ఇప్పుడు మనం వధువును, పెండ్లి కుమారున్ని మాత్రమే చూడవలసకియున్నది. అదేవిధముగా రెండవ వర్తమానికుడైన బ్రెన్హాం యొక్క వర్తమానం విన్నవారు యేసుక్రీస్తును దేవుని వాక్యమును వెంబడించవలసియున్నది. (స్నేహితుడా నీవు ఎలా వున్నావు ఇంకా వర్తమానము తెచ్చిన వ్యక్తితో వున్నావా ఆయన గతించి 25 సంవత్సరములు అయినది)

వధువు నిశ్చితార్థమైనది లేక పెండ్లికి ఇవ్వబడుట అనగా క్రీస్తునకు వాక్యమునకు ఇవ్వబడుటకు నిశ్చయమైనది. గుర్తుంచుకోండి ఆయనే క్రీస్తు మానవునిగా ఆయన తండ్రి

చేత మహిమపరచబడ్డాడు. దేవుని కుడివైపున ఆసీనుడైయున్నాడు. అది ఆయన వాక్యము పంపుటలోగల ఆయన ప్రత్యక్షత అది ఒక ఆత్మీయ వివాహము దానిని మనం ఎలా వర్ణించినా ఆమె ఇవ్వబడినది కాని ఇప్పుడు మనం వాక్యమునకు దగ్గరి వారమైయుండాలి. (Logos) అంతేకాని కొటేషన్లు తో టేపులతో ఇలాగే కనుక మనం ఉంటే "నిన్ను నేను ఎరుగను" మత్తయి 25:1-13 చదవండి.

ఇది ఐక్యము కావలసిన సమయములో వున్నాము. ఇది ఒక కంటికి కనిపించని వధూవరుల కలయికగా వాక్యపు ప్రత్యక్షత మీద ఏర్పాటుచేయబడి, ఆత్మీయ కలయికగా వుండాలి. మనం ఎప్పుడైతే వాక్యమునకు చేరువవుతామో అది మనలను నడిపించడమే కాక శుద్ధిచేయును కాపుదల దయచేయునని చివరి గొఱ్ఱెపిల్ల వివాహము విందు వేడుకకు సిద్ధపరచును. (ఎఫెసీ 5:25-27, తిమోతి 3:3-7, ప్రకటన 19:7-9) ఇక్కడ ఆయన ఆత్మ అనగా మనలోని తన వాక్యము గొప్పదైయున్నది. తప్ప మరేమికాదు కొందరైతే కొటేషన్లతో కొలకర్రగా వేసి వాటిని బట్టి పరిశుద్ధతను ఆపాదిస్తారు. పరిశుద్ధుని కన్నా పరిశుద్ధత నిచ్చేదేదైనా వున్నదా? ప్రకటన 19:6-9 ఈ విషయాన్ని వ్రాస్తూ తన భార్య తనకు తాను సిద్ధపరచుకొన్నది. వివాహము అనుపదమును గురించి 7వ వచనములో (gamos) గ్రీకులో వ్రాయబడియున్నది. దీనికి అర్థం వివాహపు విందుగా చెప్పబడినది వివాహమునకు మారుగా ఘనమైన గొఱ్ఱెపిల్ల వివాహపు విందుగా చెప్పబడినది.

## ఎలియాజరు ఒంటె వాహనం

ఆదికాండము 24 నందు ఇస్సాకు రిబ్కాల ప్రేమ కథ వ్రాయబడినది. అబ్రాహాము తన సొంత స్థలమునకు తన కుమారుని కొరకు కన్యను వెదుకుటకు పంపెను. తన యజమానుడు చెప్పినట్లుగా ఎలియాజరు చేసెను. మెసపటోమియా ప్రాంతములోని నాహోరునకు ఒంటెలతోపాటు బయలుదేరెను. అది ఒక సాయంకాలపు సమయం ఆ సమయమునందే ఇస్సాకునకు భార్య దొరికెను.

ఎలియాజరు చెప్పిన వాటన్నిటిని రిబ్కా తన కుటుంబముతో చెప్పెను. అయితే ఇంకా ఆమె అసలు ఇస్సాకునే చూడలేదు. అయినా ఇస్సాకు తండ్రి యొక్క సేవకుడు చెప్పిన వర్తమానమును బట్టి ఆమె హృదయములో ఇస్సాకుపై ప్రేమ ఏర్పడెను. ఇస్సాకునకు భార్యగా ఉండుటకు సిద్ధపడెను.

ఇది క్రీస్తుయొక్క వధువునకు సాదృశ్యముగా లేదా? ఆమె ఎప్పుడూ పెండ్లికుమారుడైన క్రీస్తుని చూడలేదు. అయినప్పటికి తండ్రియొక్క సేవకుడు చెప్పిన మాటలను బట్టి విశ్వాసం ఉంచెను. ఆమె యొక్క విశ్వాసము ఒక ప్రత్యేకమైన కోరికగా మారి ఆయనతో ఉండాలని నిర్ణయించుకున్నది. సాయంకాలపు వర్తమానము క్రీస్తుయొక్క వధువునకు గుండెలలో శ్వాసగా కొట్టులాడుచున్నది. వర్తమానము వలన ఆమె అతనిని వివాహం ఆడునంతగా మోహము కలిగించినది.

ఎలియాజరు రిబ్కాను ఒంటె మీద ఎక్కించుకొని ఇంటికి తీసుకొనివచ్చెను. అదే సాయంకాలపు సమయాన ఇస్సాకు దేవుని ధ్యానించుటకు పొలములోనికి వెళ్ళెను. ఆయన పొలంలోనికి వెళ్ళి తాను కళ్ళను పైకి ఎత్తి చూడగా ఒంటెలు వచ్చుట కనబడెను మరియు రిబ్కా తన కనులు పైకి ఎత్తిచూసినపుడు ఆమె కనులకు ఇస్సాకు కనబడెను. ఆమె కనులలో వెలుగు వచ్చెను. అప్పుడు ఆమె ఎలియాజరుతో ఇలా మాట్లాడెను. (ఆది 24:63-65)

అవును ఎప్పుడైతే ఎలియాజరు వచ్చుచున్న వాడు తన యజమానుడని చెప్పినప్పుడు రిబ్కా వెంటనే ముసుగు ధరించి ఒంటెపై నుండి క్రిందికి దిగెను (ఆది 24:67)

ఇప్పుడు చెప్పండి ఇస్సాకు రిబ్కాను కలుసుకొనిన సమయం సాయంకాలమే కదా అవును ఆ సమయములో రిబ్కా యొక్క ప్రతిస్పందన గమనించండి. ఆమె వెంటనే తన ఒంటె వాహనం నుండి క్రిందకు దిగెను. తరువాత ఏమి జరిగినది? ఇస్సాకు ఆమెను తన తల్లి గుడారములోనికి తీసుకొని వెళ్ళి భార్యగా చేసుకొనెను. వివాహమునకు సంబంధించి ఇది ఒక ప్రాముఖ్యమైన సందర్భము. ఆ గుడారములో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఉన్నారు. ఆసమయములో ఎలియాజరు యొక్క పాత్రయేమిటి ఆయన తనకు అప్పగించిన పనిని చక్కగా ముగించి అక్కడినుండి వెళ్ళిపోయెను. (గమనిక: లేఖనములలోని వచనం ఇక్కడ ముగించబడినది. అటుతరువాత ఎలియాజరు ప్రస్థాపన లేకపోయెను. రిబ్కా ఎప్పుడైతే ఇస్సాకు కలుసుకున్నదో ఒంటెలను తీసుకొని ఎలియాజరు వెళ్ళిపోయియుండవచ్చు.) ఈ రోజులలో అనేకమంది బ్రదర్ బ్రెన్హాం ఇంకనూ తమను ఒంటెపై నడిపించుచున్నట్లు తాము ఇంకా ఒంటెపై కూర్చుండి ప్రయాణంలోనే వున్నట్లుగా భావించుచున్నారు. అయితే వీరందరూ పెండ్లికుమారుని పరిచయం అవ్వలేదనే కదా. ఇంకా వీరందరూ తమ ఒంటెలనుండి దిగి తమ ప్రియమైన వానిని కలుసుకోవడానికి ఇష్టపడక ఒంటెపైనే తమ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇదే వారికి ఆనందాన్ని కల్గించుచున్నది. (ఇంకా ప్రవక్తను గురించిన కథలు, ప్రసంగాలు నెమరువేస్తూ గతించిన దేవుని యొక్క సేవకుని గురించి ప్రవక్త ఇలా చేశాడు, ప్రవక్త అలా చేశాడు ఆయన దీనిని గురించి ఏమి చెప్పాడో అని చెప్పుకుంటున్నారు. వీరు నిజముగా వాక్యాన్ని ప్రేమించువారైతే ఒంటెల నుండి దిగి ఆయనతో ఏకమవ వలసి యున్నది.

(గమనిక: నాకు తెలుసు ఎంతోమంది విశ్వాసులు ఆకాశమండలం నందు యేసుక్రీస్తుని కలవటానికి ప్రయాణం అవుచున్నారు. అయితే ఇక్కడ ఈ సాదృశ్యమును, పోలిక సరికాదు. ప్రాకృతికమైనది ఎప్పుడూ ఆత్మీయతకు సాదృశ్యమైయున్నది. ఎలియాజరు పరిశుద్ధాత్మను సాదృశ్యముగా ఉంటే రిబ్కా ఆత్మీయముగా సంఘముగా ఉన్నది. (వధువుగా ఉన్నది) ఇక్కడ ఒంటె అనునది దేవుని యొక్క ఆత్మ రూపములో గల వర్తమానమే ఈ వర్తమానము ఇస్సాకును అనగా వాక్యముగా ఉన్న క్రీస్తుని వధువుకు పరిచయం చేయుటయే. ఇక్కడ మనం అక్షరాల నిజమైన క్రీస్తుని మహిమగల వానిని ముఖాముఖిగా ఆకాశమండలములో గొర్రెపిల్ల వివాహమహోత్సవ విందుకు వెళతాము.

స్నేహితులారా! ఆయన మనలను తన ఇంటికి పిలువబడియుండగా ఆయన ఇంకా మన ఒంటె వాహనాన్ని ఎలా నడిపించుచుంటాడు. ఆయన చేసినదేమిటంటే వాక్యమైయున్న క్రీస్తును మనకు సూచించుటయే. ఎలియాజరు వలెనే తాను పిలువబడిన పనిని సంపూర్తి గావించెను. ఆయన వధువుకు చెందిన వర్తమానం కలిగియుండి దానిని ప్రకటించెను. ఆయన ఇప్పుడు లేకపోయినా ఆయన స్వరము ఇప్పటికీ వినబడుచున్నది. ఇంకనూ ఒంటె వాహనము ఎక్కని వారు ఒంటెలనెక్కి ఇస్సాకును అనగా నిజమైన దేవుని వాక్యము వద్దకు నడిపించబడాలి.

ఇస్సాకుతో పాటు ఆయన గుడారమునకు నడిపించబడి ఆయనతో కలిసిపోవలసి యున్నది. మనము గుర్తుంచుకోవలసినది ఏమిటంటే ఎలియాజరు చెప్పేలాగున వాక్యముతో కలవవలసియున్నది. ఎందుకంటే ఆయనే మన పగటి సూర్యుడు ఆమేన్. ఇది ఎప్పుడు అనగా మీరు వాక్యముతో వున్నప్పుడు ఘనమైన గొఱ్ఱెపిల్ల వివాహపు విందునకు సిద్ధపడిన వారు అవుతారు.

## ఈ ఘడియ వర్తమానం ఏమిటి?

బ్రదర్ బ్రెన్హాం వర్తమానమును ఎలా చూసినా నిజంగా ఎన్నుకోబడినవారు ప్రభువు వైపు చూస్తారు. అంతేగాని వారు ఎప్పుడు కూడా వర్తమానికుని సూచించరు. ఆ నక్షత్రము సాయం సమయమున వచ్చి పగటి సూర్యుని గూర్చి తెలిపెను. కనుక ఘడియ యొక్క వర్తమానము చెప్పండి

*"మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానము ఏమనగా – దేవుడు వెలుగైయున్నాడు ఆయనయందు చీకటి యెంతమాత్రమును లేదు." 1యోహాను 1:5*

*"నిజమైన వెలుగుండెను అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది. యోహాను 1:9*

ఆమేన్! చీకటి వెళ్ళిపోయింది నిజమైన వెలుగు అనగా నూతనముగా జన్మించిన ప్రతి దేవుని విశ్వాసిపై ప్రకాశించు వెలుగు ఈ లోకంలోనికి వచ్చినప్పటినుండి వున్నవెలుగువలెనే జీవం, మార్గం, సత్యము ఆయనే శరీరధారిగా ముందుగా ఎన్నుకున్న ప్రజలకు మహిమను ఇచ్చువాడు యోహాను తన పత్రికలలో వ్రాసిన వెలుగు ఈయనే ఆమేన్.

మనం కనుక ఆ వెలుగులో నడచినట్లయితే (1యోహాను 1:7) దీనిని మనం చదువుకొన్నాము నిజమేకదా? (లేక) లేఖనాలలో మనం గనుక వర్తమానములో నడిచి నట్లయితే మనం ఒకరితో ఒకరం సహవాసం కలిగివుంటాము. మనకు ఎత్తబడే విశ్వాసం కలుగుతుంది. అదే మనకు క్షేమం కలిగించి ఎత్తబడుటకు నడిపిస్తుంది. బైబిలునందు వ్రాయబడినది ఇదేకదా!

స్నేహితుడా ఇప్పుడు మీకు ఘడియ యొక్క వర్తమానము ఏమైయున్నదో అర్థమయి వుంటుంది. దేవుడు మీకు సహాయం చేయును గాక.

## ఎన్నిక చేయబడినవారు రెండు సార్లు ప్రత్యేకింపబడెదరు

అబ్రాహాము ఎన్నిక చేయబడిన వారిలో ఒకడు. ఆయనను తన సొంతగ్రామం నుండి పిలువబడి వాగ్ధానం చేయబడిన భూమికి నడిపించబడినాడు. అప్పుడు అతని అన్న కుమారుడైన లోతు అతని వెంట వెళ్ళెను (ఆది 12) అయితే ఎంతో కాలం కలసియుండలేదు. అప్పుడు వారు విడిపోయారు. నీకు వారెప్పుడేతే విడిపోయారో అప్పుడే దేవుడు మరలా తన నిబంధనను కొనసాగించెను.

సోదరుడా ఎన్నికకావలసిన క్రీస్తుయొక్క వధువు సంఘశాఖల స్వస్థలము నుండి వేరుపడుటకు పిలుపు ఇవ్వబడినది. తమను తాము క్రైస్తవులని పిలుచుకొనెడి వారికి ఆమె వాగ్ధానము చేయబడిన దానిని పొందుకొనుటకు ఆమెకు వాగ్ధానము చేయబడినది. అయితే ఆమె యొక్క సమీపబంధువు ఆమెను అంటిబెట్టుకొనేవున్నాడు. ఇలా వీరిరువురూ కలిసి యున్నంతకాలము ఒకరితో ఒకరు అంగీకరించరు (ఆమోసు 3:3) కనుక రెండవ విడవబడుటను కలిగియుండాలి. వాక్యము కొరకు తప్పక వేరుపడాలి. నామకార్థమైన క్రైస్తవులు నిజమైన వాగ్ధానపు వారికి ముండ్లవంటి వారు. ఆమెను బలహీనపడుచుదురు. కనుక వారినుండి వేరుపడిన తరువాతనే ఆమెకు వాగ్ధానం దొరికెను.

## - ముగింపు -

కనుకనే సోదరుడా! మన యొక్క పిలుపును ఎన్నికను మనం నిశ్చయం కలిగియుండాలి. దీనికొరకు మనం వాక్యము ఏమి చెబుతుందో దానిని ఆలాగున మనం చేయవలసియున్నది. ప్రవక్తయొక్క బోధను పెడచెవిని పెట్టుట కాదు అయితే ప్రస్తుతకాలపు సత్యమును గ్రహించగలిగి వుండాలి. ఎందుకంటే మనం చివరి తరము కాలములో యేసుక్రీస్తు రాకడ సమీపమైయున్న సమయంలో ఉన్నాము. ఈ అంత్యకాలములో అబద్ధ ప్రవక్తలు అబద్ధ బోధకులు విశ్వాసులలో కూడా ఉన్నారు. (అపవాది తనకు సమయంలేదని తెలుసు) వాక్యపు సత్యమును అబద్ధముగా చేయుటకు సాతాను కుతంత్రాలను ప్రయోగిస్తుంది. దీనిని బట్టి అనేకులు తమ మార్గములను సత్యము నుండి మరల్చుకుంటారు. తమకు తోచిన వాటిని వెలిబుచ్చుతుంటారు. (తమకు వచ్చిన కలలను దర్శనాలను జోడించి తమ ఆలోచనలను సిద్ధాంతాలుగా మార్చుతుంటారు. అయితే వారికి తెలుసు తాము అబద్ధమును చెబుతున్నామని వారికి తెలిసే చేస్తుంటారు) ఇలాంటి వారంతా కూడా తీర్పువిధించబడిన దేవదూతల వలెనే తీర్పుతీర్చబడతారు. నోవాహు కాలంలోని వారి వలె లోతు కాలంనాటి వారివలె తీర్పుతీర్చబడుతుంది.

సత్యమును తెలుసుకున్న మనము సత్యములోనే నిలిచివుందాం. కుక్క తన వాంతికి తిరిగినట్లుగా మనం ఉండకూడదు. (2పేతురు 1:10, 5:2)

యేసుక్రీస్తు ఇలా చెప్పెను.

*"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును."యోహాను 8:32*

*"సత్యసంబంధియైన ప్రతివాడునూ నా మాట వినును." యోహాను 18:37*

# ముగింపు మాట

అమెరికాలోని ఇద్దరు సేవకుల మధ్య మాటలు

ఒక సేవకుడు (పి.జి): రెండవ సేవకుని (ఇ.సి)తో ఇలా మాట్లాడుతున్నాడు. సోదరుడా నీవు ఈ పట్టణములో మీటింగులు పెట్టబోవుచున్నావని విన్నాను. తన ప్రవక్తయైన బ్రదర్ బ్రెన్హాంగారి ద్వారా దేవుడు మనకు పంపిన సందేశాలను అందచేస్తావని నమ్ముతాను. నేను మీకు ఒక సలహా ఇస్తాను. మీరు ప్రజలవద్దకు బోధించుటకు ముందుగా బ్రదర్ బ్రెన్హాం గారి గురించి ఆయన దేవుని ప్రవక్తయని చెప్పుటకు ముందు ప్రయత్నించు. ఆయన చేసిన కార్యములను గురించి చెప్పు ప్రజలు ముందుగా బ్రదర్ బ్రెన్హాం గారిని తెలుసుకోవాలి ఇది చాలా ముఖ్యం.

రెండవ సేవకుడు(ఇ.సి): నన్ను క్షమించండి మీరు పొరపడుచున్నారు. ముఖ్యముగా మనం బోధించవలసినది యేసుక్రీస్తును గురించి ఆయన వాక్యమును మొదట తెలుసుకోవాలి. ఆయనే రక్షకుడని ప్రజలు గ్రహించాలి. అంతేకాని బ్రదర్ బ్రెన్హాం గురించి కాదు. నేను క్రీస్తును గురించి బోధిస్తాను. ఇంకా నాకు సమయముంటే ఒక వేళ సందర్భము వస్తే దేవుడు తన వాక్యము వద్దకు నడపించు ఒక బోధకుని పంపినట్లుగా చెప్పగలను.

సేవకుడు (పి.జి): నీగురించి మాకు భయము కలుగుతుంది. బ్రదర్ బ్రెన్హాం వాక్యమును కలిగియుండెను.

సేవకుడు (ఇ.సి): అయితే యేసుక్రీస్తు వాక్యమైయుండెను. ఒక వేళ నీ మార్గం నిజమే అయితే ఒక రోజున సర్వేశ్వరుని యొద్ద తీర్పు జరుగును అప్పుడు ఏది సత్యమో ఏది అబద్ధమో తెలుస్తుంది.

**ఏది సత్యము? నిజ ప్రత్యక్షతను కలిగియున్నది ఎవరు?**





## ప్రార్థనా సహాయము కొరకు

1. పేరు ______________________________

2. తండ్రి పేరు ______________________________

3. వయస్సు ______________________________

4. అడ్రసు ______________________________

______________________________

______________________________

5. సెల్ నెం. ______________________________

6. ఇమెయిల్ అడ్రస్ ______________________________

<u>ప్రార్థనా అవసరత ఈ క్రింది గీతల మీద వ్రాయండి.</u>

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## మా ప్రచురణలు (తెలుగులో)

- ఇరువురు ఏక శరీరమై యుందురు
- ఆది పాపము
- దేవుని పోలిక - స్వరూపము
- ఈ ఘడియ యొక్క వర్తమానము ఏమైయున్నది?
- రెలిగో

## రానైయున్న ప్రచురణలు

- ఆదాము పాపము
- వాక్యము (లోగోస్)







**To order, Please write to:**

*The Eagle screams…*



*…the Dove leads.*

**PROPHETIC*REVELATION**
**Ghim Moh Estate Post Office Box 333**
**Republic of Singapore 912742**